ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
శనివారం 16, మే 2026 www.prajajyothinews.com పేజీలు :10

# అఖిల భారత పోలీస్ క్రీడల్లో ఏసీపీ మాధవి సత్తా



కరీంనగర్ క్రైం,మే 15,ప్రజాజ్యోతి: ఉత్తరప్రదేశ్ రాష్ట్ర రాజధాని లక్నో లో ఈనెల 9 నుంచి 13 వరకు నిర్వహించిన ప్రతిష్టాత్మక "అఖిల భారత పోలీస్ క్రీడా పోటీలు"లో హుజూరాబాద్ ఏసీపీ వి. మాధవి అద్భుత ప్రతిభ కనబరిచి నాలుగు పతకాలను కైవసం చేసుకున్నారు.టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్ విభాగాల్లో రాణించి కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌కు జాతీయ స్థాయిలో కీర్తి తీసుకొచ్చారు.దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి పాల్గొన్న పోలీస్ అధికారుల మధ్య జరిగిన గట్టి పోటీలో మాధవి తన ప్రతిభతో ఆకట్టుకున్నారు.టేబుల్ టెన్నిస్ జి.ఓ. 500 మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో రజత పతకం సాధించగా,జి.ఓ. 400 మిక్స్‌డ్ డబుల్స్, ఎన్.జి.ఓ. మిక్స్‌డ్ డబుల్స్ విభాగాల్లో కాంస్య పతకాలు దక్కించుకున్నారు.అలాగే బ

- 'మన ఇసుక' యాప్ ఉన్నా ఆగని ఇసుక మాఫియా
- అధికారుల అండతో జోరుగా సాగుతున్న అక్రమ ఇసుక రవాణా
- గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఇసుక మాఫియా అరాచకం



## రాయికల్‌లో రెచ్చిపోతున్న
# అక్రమ ఇసుక దందా



రాయికల్, మే 15 (ప్రజా జ్యోతి) ప్రభుత్వం ఎన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నప్పటికీ పల్లెల్లో అక్రమ ఇసుక రవాణా దందా ఆగడం లేదు. ఎన్ని నిబంధనలు అమలు చేస్తున్నప్పటికీ ఇసుక అక్రమ వ్యాపారులు తమ వ్యాపారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టడానికి 'మన ఇసుక' అనే యాప్ ను అందుబాటులోకి తెచ్చిన విషయం తెలిసిందే. దీని ద్వారానే ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకున్న వారికే ఇసుక అందించాలని అధికారులకు ఆదేశాలు సైతం జారీ చేసింది. అయినప్పటికీ రాయికల్ మండల అధికారులు అవేం తమకు పట్టవన్నట్లు ప్రవర్తిస్తూ ఇటు అధికారులు, అటు అక్రమ ఇసుక వ్యాపారులు ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ అక్రమ ఇసుక రవాణాను ప్రోత్సహిస్తున్నట్లు తెలుస్తోంది. వివరాలు2లో..

## బాలల హక్కుల రక్షణ అందరి బాధ్యత



-బాల్య వివాహాలతో జరిగే ఇబ్బందులపై అవగాహన కల్పించాలి
- బాల కార్మిక వ్యవస్థ ఉండవద్దు
- బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి
- బాలల హక్కుల పరిరక్షణపై రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సర్పంచులు, మున్సిపల్ వార్డ్ సభ్యులు, అంగన్వాడీ టీచర్లకు అవగాహన కార్యక్రమం

## కరీంనగర్‌లో బక్రీద్ అలర్ట్

– చెక్‌పోస్టుల వద్ద పోలీసుల కట్టుదిట్టమైన తనిఖీలు



కరీంనగర్ క్రైం,మే15,ప్రజాజ్యోతి: రాబోయే బక్రీద్ పండుగ నేపథ్యంలో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీసులు అప్రమత్తమయ్యారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు అక్రమ రవాణాను అడ్డుకునేందుకు సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి తనిఖీలను ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం గురువారం అర్థరాత్రి మోగ్దూంపూర్ చెక్‌పోస్టును ఆకస్మికంగా పరిశీలించారు. అక్కడ విధుల్లో ఉన్న

## గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

- ప్రణాళిక ప్రకారం చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా విద్యా వారోత్సవాల



కింద రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ దినోత్సవం

## రాయికల్‌లో రెచ్చిపోతున్న..

# అక్రమ ఇసుక దందా

- 'మన ఇసుక' యాప్ ఉన్నా ఆగని ఇసుక మాఫియా
- అధికారుల అండతో జోరుగా సాగుతున్న అక్రమ ఇసుక రవాణా
- గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఇసుక మాఫియా అరాచకం





**రాయికల్, మే15 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వం ఎన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నప్పటికీ పల్లెల్లో అక్రమ ఇసుక రవాణా దందా ఆగడం లేదు. ఎన్ని నిబంధనలు అమలు చేస్తున్నప్పటికీ ఇసుక అక్రమ వ్యాపారులు తమ వ్యాపారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టడానికి 'మన ఇసుక' అనే యాప్ ను అందుబాటులోకి తెచ్చిన విషయం తెలిసిందే. దీని ద్వారానే ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకున్న వారికే ఇసుక అందించాలని అధికారులకు ఆదేశాలు సైతం జారీ చేసింది. అయినప్పటికీ రాయికల్ మండల అధికారులు అవేం తమకు పట్టవన్నట్లు ప్రవర్తిస్తూ ఇటు అధికారులు, అటు అక్రమ ఇసుక వ్యాపారులు ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ అక్రమ ఇసుక రవాణాను ప్రోత్సహిస్తున్నట్లు తెలుస్తోంది. దీనికి తోడు స్థానిక అధికారుల సంపూర్ణ సహకారం ఉండడంతో రాయికల్ అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతోంది.

**గోదావరి తీర గ్రామాల్లో యథేచ్ఛగా ఇసుక తవ్వకాలు...**

రాయికల్ మండలంలోని గోదావరి పరి వాహక ప్రాంతాలైన ఇటిక్యాల కొత్తపేట, మూటపెల్లి, చింతలూరు గ్రామాల నుండి ఈ ఇసుక అక్రమ జోరుగా సాగుతోంది. ఇంత జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా మైనింగ్, రెవెన్యూ శాఖ అధికారులు అసలు తమకు ఏమి పట్టనట్లే వ్యవహరిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. అక్రమ ఇసుక వ్యాపారానికి ఎవరూ కూడా అడ్డు పడకుండా అధికారులకు ఇసుక వ్యాపారాలు భారీగా ముడుపులు ముట్టజెప్పుతున్నట్లు తెలుస్తోంది. కొందరు ఇసుక రవాణా చేసే ట్రాక్టర్ల ఓనర్లతోని కుమ్మక్కై రాత్రి వేళలో వందల ట్రాక్టర్ల ద్వారా తరలిస్తూ వ్యాపారాలు భారీగా డబ్బులు దండుకుంటున్నారు. ఇసుక వ్యాపారాన్ని అడ్డు కోవాల్సిన అధికారులే మామూళ్ల మత్తుల పడి చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.

**వీడీసీ పేరుతో సాగుతున్న అక్రమ టెండర్ల వ్యవహారం...**

గ్రామాల్లో అభివృద్ధి పేరిట గ్రామ అభివృద్ధి కమిటీ (వీడీసీ)ల ఆధ్వర్యంలో జోరుగా అక్రమ వ్యాపారాలకు అనధికార టెండర్లు నిర్వహిస్తూనే ఉన్నారు. అక్రమ వేలం పాటలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులకు ప్రభుత్వం సూచించినప్పటికీ ఎక్కడ కూడా అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవడం లేదు. అంతేకాకుండా అక్రమ టెండర్లను కొంతమంది స్థానిక అధికారులే ప్రోత్సహిస్తున్నట్లు మండలంలో జోరుగా చర్చ జరుగుతోంది. వాగుల నుండి ఇసుకను తవ్వుకోవడం, ఇసుక డంపులను వేలం వేయడంలో వీడీసీ కీలక పాత్ర పోషిస్తుండడం గమనార్హం.

**ఇతర మండలాలకు విస్తరిస్తున్న అక్రమ ఇసుక రవాణా...**

రాయికల్ మండలంలో అక్రమ ఇసుక రవాణాకు అడ్డు చెప్పేవారు లేకపోవడంతో ఈ వ్యాపారం అక్రమ వ్యాపారులకు కాసులు తెచ్చిపెడుతోంది. రాయికల్ మండలం లోనే కాకుండా జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల, మల్లాపూర్ ప్రాంతాలకు సైతం ఇక్కడి నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. ప్రస్తుతం ఇసుకకు డిమాండ్ పెరగడంతో రోజుకు వందల సంఖ్యలో ట్రాక్టర్ ట్రిప్పుల ద్వారా ఇసుకను తరలిస్తున్నారు. ఎక్కడికక్కడ తనిఖీలు చేసి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాల్సిన అధికారులు సైతం తమకు ఎలాంటి సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తుండడం శోచనీయం.

**ప్రజల ఆగ్రహానికి గురవుతున్న అధికార యంత్రాంగం...**

మండలంలో అక్రమంగా ఇసుక రవాణా యథేచ్ఛగా కొన సాగుతున్నా సంబంధిత శాఖ అధికారులు మాత్రం పట్టిం చుకోవడం లేదు. ప్రధానంగా ఇసుక వ్యాపారులు అక్రమంగా ఇసుకను మండల సరిహద్దుల మీదుగా దాటిస్తున్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. వాహనాల తనిఖీ చేపట్టి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాల్సి ఉంది. కానీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు మరింత దృష్టి సారించి అక్రమ ఇసుకను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి


- ప్రణాళిక ప్రకారం చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా విద్యా వారోత్సవాల కింద రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ దినోత్సవం



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మే -15 (ప్రజాజ్యోతి)** విద్యార్థులందరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఈ నెల 11 వ తేదీ నుంచి 17 వ తేదీ వరకు విద్యా వారోత్సవాల కింద రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా జయ జయహే తెలంగాణ పాటను వినిపించారు. లైబ్రరీ లో చదివి ఉద్యోగాలు సాధించిన వారిని సన్మానించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తకాలను పరిశీలించారు. పాఠశాలల విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక పుస్తక ప్రదర్శన, మానసిక ఉల్లాసానికి అందుబాటులో ఉంచిన వివిధ ఆటల పరికరాలను పరిశీలించి.. విద్యార్థులు ఈ పుస్తకాలు, ఆటల పరికరాలను సద్వినియోగం చేసుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, చెత్తాచెదారం తొలగింపు పనులు చేయించామని వివరించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు. ఆరు రకాల ప్రత్యేక వైద్య నిపుణులతో రోగ నిర్ధారణ పరీక్షలు, సేవలు అందించామని తెలిపారు. పోలీస్, రవాణా శాఖ ఆధ్వర్యంలో డ్రైవర్లకు వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు చేయించామని పేర్కొన్నారు.సోషల్ మీడియా కు దూరంగా ఉంటూ లక్ష్య సాధన పై దృష్టి సారించాలని సూచించారు. ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని, ప్రతి సబ్జెక్ట్ కు నిర్ణీత గడువు పెట్టుకొని చదవాలని తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న వారు ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సూచించారు. ఏదైనా కొలువు సాధించాలని ఆకాంక్షించారు. స్కూల్ వెళ్ళే విద్యార్థులు లైబ్రరీకి వచ్చేలా వివరించాలని పేర్కొన్నారు. వచ్చే వారం యూత్ అండ్ పర్యాటక శాఖ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ప్రత్యేక వాకథాన్, జాబ్ మేళా నిర్వహించ నున్నామని వెల్లడించారు. యువత పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపు నిచ్చారు. కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో పరిశీలన

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో టాస్క్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న కంప్యూటర్ శిక్షణ తరగతులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. ఎంత మంది విద్యార్థులు వస్తున్నారు? ఏ ఏ అంశాలు నేర్చుకుంటున్నారో ఆరా తీశారు. తరగతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు . చాలా గ్రామాల్లో పబ్లిక్ రీడింగ్ రూమ్ లను ఏర్పాటు చేసి గ్రామీణ పాఠకులకు గ్రంథాలయాలను అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్


VEMULA SRINIVASULU,
LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

CHIEF MINISTER'S OFFICE

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.

The Hon'ble Chief Minister desires that the treatment of Arumulla Kiran, S/O Rangarajam, H.NO.3-5-188, PURANIPETA, JAGITAL to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.2,50,000/-(Rupees Two Lakh Fifty Thousand Only) to undergo conservative management.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes.

Yours sincerely,
( Vemula Srinivasulu )

Copy to:
SRI SRINIVAS AADI,
Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP
Copy to:
Arumulla Kiran,
S/O Rangarajam,
H.NO.3-5-188, PURANIPETA, JAGITAL.

**వేములవాడ,మే,15 :ప్రజాజ్యోతి** వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ క్యాంపు కార్యాలయం లో శుక్రవారం రోజున పురానీపేట గ్రా మానికి చెందిన అరుమళ్ళ కిరణ్ అనారోగ్యంతో అత్యవసరచికిత్స అవసరమైనవిషయంతెలుసుకున్న వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్ర భుత్వ విప్,వేములవాడఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందిం చారునిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రత్యేక చికిత్స అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వం నుండి 2,50,000 రూపాయల విలువగల ఎల్ ఓ సీ ను వైద్య ఖర్చుల కోసం వెంటనే మంజూరు చేయించారు. ఈ సహాయం అందించడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# పేదలకు అన్నదానం



**వేములవాడ,మే,15:ప్రజాజ్యోతి.** మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1851 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున లక్ష్మీ గణపతి, రాజన్న భేమేశ్వర ఆలయం వద్ద 50 మంది అన్నార్తులకు పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటిఅన్నదాతలుగా పుట్టినరోజు సందర్భంగా రైకనపేట మధు కుటుంబ సభ్యులు పుట్టిన పెళ్ళిరోజు ఇతరత్ర కార్యక్రమాలకు పేదలకు ఒక్కపూట అన్నదానం చేయల నుకునే దాతలు ట్రస్టు సభ్యులను గాని ట్రస్ట్ నంబరు 92469 39388 కు సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్ మఠం శివకుమార్ పాల్గొన్నారు

## ఘనంగా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతా రెడ్డి జన్మదిన వేడుకలు



**పెద్దపల్లి ప్రతినిధి, మే 15 ప్రజా జ్యోతి;**పెద్దపల్లి పట్టణంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి నియోజకవర్గానికి చెందిన పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై డాక్టర్ మమతా రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తల ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయవాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలను కొన సాగించాలని ఆమె సూచించారు. వేడుకల సందర్భంగా నాయకులు పూలమాలలు, శాలువాలతో డాక్టర్ దాసరి మమతా రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 23 నుంచి నాగారం గుంజపడుగు..

### శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఉత్సవాలు



**మంథని, మే15 (ప్రజాజ్యోతి):** మంథని మండలం నాగారం-గుంజపడుగు గ్రామాల శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవాలు ఈ నెల 23 నుంచి గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. నాగారం-గుంజపడుగు గ్రామాల శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ఉత్సవాల్లో పోస్టర్లను నాగారం సర్పంచ్ బెల్లంకొండ శ్రీదేవి సత్యనారాయణ రెడ్డి, గుంజపడుగు సర్పంచ్ దండేవేన సంధ్య బానేష్ లు శుక్రవారం ఆవిష్కరించారు. ఈనెల 23న ఉదయం 9 గంటలకు అమ్మవారి పూజ, కుంకుమార్చన తో కార్యక్రమం ప్రారంభించి రాత్రి అమ్మవారి ఒగ్గు కథ నిర్వహిస్తామని తెలిపారు. 3 రోజుల ఒగ్గు కథ అనంతరం 26న అమ్మవారికి బోనాలు సమర్పించి 27న మత్త కొలుపుతో కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు ముగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో వివిధ గ్రామాల భక్తులు తరలివచ్చి పాల్గొనాలని గౌడ సంఘం సభ్యులు కోరారు.

## ఉద్యోగుల సమస్యలపై చిత్తశుద్ధితో పోరాడుతా

### ..., టీఎన్జీవో జిల్లా అధ్యక్షు బొంకూర్ శంకర్

### ..బొంకూరి శంకర్‌కు జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఫోరం ఆధ్వర్యంలో ఘన సన్మానం



**పెద్దపల్లి, ప్రతినిధి మే15 ప్రజా జ్యోతి;** ఉద్యోగుల సమస్యలపై తాను ఎప్పుడు చిత్తశుద్ధితో పోరాడుతానని, నాకు నాలుగోసారి అవకాశం కల్పించిన ఉద్యోగులందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు బొంకూర్ శంకర్ పేర్కొన్నారు. టీఎన్జీఓ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా శ్రీ బొంకూరి శంకర్ నాలుగోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఫోరం ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ అధ్యక్షత వహించారు. బొంకూరి శంకర్‌తో పాటు జనరల్ సెక్రటరీగా ఎన్నికైన సందీప్ రెడ్డి, ఉపాధ్యక్షుడు వీరగోని శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ ప్రవీణ్ కుమార్, రూరల్ యూనిట్ ఉపాధ్యక్షుడు తీట్ల రాజేష్‌లను కూడా సన్మానించారు. ఈ సందర్భంగా బొంకూరి శంకర్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను అధికారులతో చర్చించి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. ఉద్యోగులు ప్రజలతో ప్రేమ, స్నేహపూర్వకంగా మెలిగి వారికి మెరుగైన సేవలు అందించాలని కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ బొంకూరి శంకర్ ఏకగ్రీవంగా నాలుగోసారి ఎన్నిక కావడం ఆయన పనితీరు, సంఘం ఐక్యతకు నిదర్శనమని అన్నారు. ఎన్నికైన ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ బి. శ్రీరాములు, డాక్టర్ బి. కిరణ్, వైద్య అధికారి డాక్టర్ లక్ష్మీ భవాని, టీఎన్జీఓ ప్రముఖులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా "లైబ్రరీ డే" నిర్వహణ

### - హాజరైన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్

**పెద్దపల్లి ప్రతినిధి, మే15 ప్రజా జ్యోతి;** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ 99 రోజుల "ప్రజా పాలనా - ప్రగతి ప్రణాళిక"లో భాగంగా మే 11 నుండి 17 వరకు నిర్వహిస్తున్న "విద్య వారోత్సవాలు" కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో "లైబ్రరీ డే" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 11 గంటలకు జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతి మాత చిత్రపటానికి పూలమాల వేసి పుస్తక ప్రదర్శనను జిల్లా విద్యాధికారి జి. శారద ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, 3వ వార్డు సభ్యుడు మొలుగూరి కమల్, మండల విద్యాధికారి సురేందర్ కుమార్, అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పి.ఎం. షేక్, ప్లానింగ్ కోఆర్డినేటర్ చేపూరి మల్లేశం, గర్ల్స్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ జి. కవిత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి జి. శారద మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను వినియోగించుకోవాలని, పాఠ్య పుస్తకాలు ప్రాథమిక సమాచారాన్ని అందించే ప్రధాన ఆధారమని తెలిపారు. ముఖ్యంగా గ్రూప్స్-1, గ్రూప్స్-2, సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు గ్రంథాలయాల్లో అందుబాటులో ఉన్న పుస్తకాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్



బాబు, మంత్రి ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి ఎమ్మెల్యే తథా ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సహకారంతో త్వరలోనే జిల్లా కేంద్ర గ్రంథాలయానికి స్వంత భవనం నిర్మించనున్నట్లు తెలిపారు. అలాగే శాఖ గ్రంథాలయాలకు కూడా స్వంత భవనాల నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ ఎం.డి. గఫార్, గ్రంథాలయ సిబ్బంది యూనుస్ ఖాద్రి, సి. హెచ్. స్వరూప, పర్వీన్ బేగం, పాఠకులు, పాఠకురాళ్లు, వివిధ పాఠశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐటీఐలలో ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తుల ఆహ్వానం

### - పెద్దపల్లి ప్రభుత్వ ఐటీఐ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఎన్. మల్లికార్జున స్వామి

### -మే 25 నుంచి జూన్ 8 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

**పెద్దపల్లి ప్రతినిధి, మే-15 ప్రజా జ్యోతి;** పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పారిశ్రామిక శిక్షణ సంస్థలు (ఐటీఐలు), ఏటీసీలలో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పెద్దపల్లి ప్రభుత్వ ఐటీఐ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఎన్. మల్లికార్జున స్వామి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు తమ ఒరిజినల్ ఎస్ఎస్సీ మెమో, బోనాఫైడ్, కుల ధృవీకరణ పత్రం, ఆధార్, టీసీ తదితర ధ్రువపత్రాలను స్కాన్ చేసి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ నెల 14-05-2026 నుంచి ప్రారంభం కావాల్సిన ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ సాంకేతిక కారణాల వల్ల 25-05-2026కు వాయిదా పడినట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు 25-05-2026 నుంచి 08-06-2026 వరకు [iti.telangana.gov.in](https://iti.telangana.gov.in?utm_sourceRchatgpt.com) వెబ్‌సైట్‌లో రూ. 100 వెరిఫికేషన్ ఫీజు చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. 01-08-2026 నాటికి 14 సంవత్సరాలు పూర్తి అయిన అభ్యర్థులు ప్రవేశాలకు అర్హులని పేర్కొన్నారు. అభ్యర్థులు తమ సొంత సెల్‌ఫోన్ నంబర్ మరియు ఈ-మెయిల్ ఐడీలను మాత్రమే ఉపయోగించాలని, దరఖాస్తు సమయంలో ఉపయోగించిన ఫోన్ నంబర్, ఈ-మెయిల్ ఐడీలను ఐటీఐ కోర్సు పూర్తయ్యే వరకు మార్చకూడదని సూచించారు. మార్చిన పక్షంలో అడ్మిషన్ రద్దు అయ్యే అవకాశం ఉందన్నారు. రిజిస్ట్రేషన్ చేసిన ప్రతి అభ్యర్థి తమకు నచ్చిన ట్రేడ్లలో ఎక్కువ సంఖ్యలో ఐటీఐలను ఆప్షన్లుగా ఎంపిక చేసుకునే అవకాశం ఉందని తెలిపారు.

## వరి, మొక్కజొన్న పంటను మద్దతు ధరతో కొనుగోలు చేస్తాం

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### -మే 20 నాటికి 80 శాతం ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేస్తాం

### -ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు

### - రవాణా, హమాలీ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

### -గన్నీ సంచులు తీసుకువచ్చిన రైతులకు ఒక్కో సంచికి రూ. 21 చెల్లింపు

### - పెద్దకల్వలలోని అన్నపూర్ణ రైస్ మిల్లుతో పాటు పలు రైస్ మిల్లులను పరిశీలించిన జిల్లా కలెక్టర్, రామగుండం పోలీస్ కమిషనర్



**పెద్దపల్లి, ప్రతినిధి మే-15 ప్రజా జ్యోతి;** జిల్లాలో రైతు వద్ద ఉన్న చివరి గింజ వరి, మొక్కజొన్న పంటను మద్దతు ధరతో కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా తో కలిసి పెద్దపల్లి మండలం పెద్దకల్వలలోని అన్నపూర్ణ రైస్ మిల్లు, పెద్దబొంకూరులోని రాఘవేంద్ర రైస్ మిల్ తో పాటు పలు రైస్ మిల్లు, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి ధాన్యం నిల్వలు, లిఫ్టింగ్, మిల్లింగ్ ప్రక్రియలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఫీల్డ్ స్థాయిలో ఉన్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వెంటనే పరిష్కరించేందుకు రైస్ మిల్లులను సందర్శిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఈ యాసంగి సీజన్‌లో సుమారు 4 లక్షల నుంచి 4.25 లక్షల మెట్రిక్ టన్నుల వరకూ ధాన్యం వచ్చే అవకాశం ఉందన్నారు. ఇప్పటివరకు 1.6 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతులకు రూ. 280 కోట్ల చెల్లింపులు చేశామని తెలిపారు. మరో 15 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వివిధ దశల్లో ఉందన్నారు. రెండో శనివారం, ఆదివారం రోజుల్లో కూడా రైతుల ఖాతాల్లో చెల్లింపులు చేశామని, జిల్లాలో 62 లక్షల గన్నీ సంచులు సిద్ధంగా ఉంచామని చెప్పారు. ఈ ఏడాది వరి దిగుబడి అధికంగా రావడంతో పాటు మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లు ఒకేసారి రావడం వల్ల రవాణా, హమాలీ సమస్యలు ఎదురయ్యాయని తెలిపారు. తీవ్ర ఎండల ప్రభావం కూడా ఉందన్నారు. గత వారం వరకు రోజుకు 6 నుంచి 6.5 వేల మెట్రిక్ టన్నుల కొనుగోళ్లు జరుగగా, ప్రస్తుతం రోజుకు 13 వేల మెట్రిక్ టన్నుల వరకూ కొనుగోళ్లు పెరిగాయని తెలిపారు. మే 20 నాటికి 80 శాతం కొనుగోళ్లు పూర్తవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులు సిబ్బందికి సహకరించాలని కోరారు. పీపీసీలకు టార్పాలిన్ కవర్లు అందించామని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు సుమారు 700 మెట్రిక్ టన్నుల ధాన్యం తడిసినా, ఆ ధాన్యాన్ని కూడా కనీస మద్దతు ధరకు కొనుగోలు చేశామని పేర్కొన్నారు. రైతులు సహనంతో ఉండాలని, ప్రతి రైతు వద్ద ఉన్న చివరి గింజ వరి, మొక్కజొన్న పంటను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని తెలిపారు. జిల్లాలోని 120 మంది రైస్ మిల్లర్లు ఎలాంటి అభ్యంతరాలు లేకుండా ప్రభుత్వానికి సహకరిస్తున్నందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ యాసంగిలో జిల్లాలో సుమారు 18 వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరిగిందని, దిగుబడులు 25 క్వింటాళ్ల నుంచి 35-40 క్వింటాళ్ల వరకూ పెరిగాయని తెలిపారు. ఐదేళ్ల తర్వాత జిల్లాలో మొక్కజొన్న కొనుగోళ్లు చేపడుతున్నామని, ఇందుకోసం పెద్దపల్లి జిల్లాలో 8 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని చెప్పారు. రైతులు తమ ట్రాక్టర్ల ద్వారా కొనుగోలు కేంద్రాల నుంచి గోదాములకు మొక్కజొన్న తరలించినా రవాణా చార్జీలు చెల్లిస్తున్నామని తెలిపారు. గన్నీ సంచుల కొరత సమస్య పరిష్కారానికి రైతులు స్వయంగా గన్నీ సంచులు తీసుకువస్తే ఒక్కో సంచికి రూ. 21 చెల్లిస్తామని తెలిపారు. హమాలీల కూలీ చెల్లింపును ఒక్కో సంచికి రూ. 6 నుంచి రూ. 8.50కు పెంచామని చెప్పారు. జిల్లాలో ఎక్కడా కటింగ్‌లు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని, రైతులకు ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే పరిష్కరిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అనంతరం సుల్తానాబాద్ మండలం దుబ్బపల్లి చెక్ పోస్ట్ ను కలెక్టర్ తనిఖీ చేశారు. బక్రీద్ పర్వదినం రానున్న నేపథ్యంలో అక్రమంగా ఆవుల రవాణా జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో ఏసిపి జి. కృష్ణ, డీటీ సిఎస్ మహేష్, మార్కెటింగ్ మేనేజర్ ప్రవీణ్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోనో కార్పస్‌తో ముంచుకొస్తున్న ముప్పు

## – అందమైన ఆకుపచ్చని రంగు వెనుక దాగున్న అనారోగ్యం



**ముస్తాబాద్, మే 15 ( ప్రజా జ్యోతి ):** పట్టణాల్లో, పల్లెల్లో రహదారుల వెంట పచ్చదనం పెంచాలనే ఉద్దేశంతో నాటిన కోనో కార్పస్ చెట్లు ఇప్పుడు ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి ముప్పుగా మారుతున్నాయి. వేగంగా పెరిగే ఈ విదేశీ జాతి మొక్కలు చూడటానికి ఆకర్షణీయంగా ఉన్నప్పటికీ, వాటి వల్ల కలిగే దుష్ప్రభావాలపై పర్యావరణ వేత్తలు, వైద్య నిపుణులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ఆరోగ్యానికి 'విషపు' పుప్పొడి**

ఈ చెట్లు ఏడాది పొడవునా పచ్చగా కనిపిస్తాయి. అయితే వీటి పువ్వుల నుంచి వెలువడే పుప్పొడి గాలిలో కలిసి ప్రజల్లో శ్వాసకోశ సమస్యలకు కారణమవుతోంది. ముఖ్యంగా ఆస్తమా, బ్రోన్కైటిస్ వంటి వ్యాధులు తీవ్రరూపం దాల్చుతున్నాయి. పిల్లలు, వృద్ధుల్లో అలర్జీలు, తుమ్ములు, చర్మవ్యాధులు పెరగడానికి కూడా ఈ చెట్లే కారణమని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**భూగర్భ జలాలను పీల్చేస్తున్న 'రాక్షస' వేళ్లు**

కోనో కార్పస్ చెట్ల వేళ్లు చాలా లోతుగా, వేగంగా విస్తరిస్తాయి. ఇవి భూమిలోని తేమను, భూగర్భ జలాలను అధికంగా పీల్చేస్తుండటంతో చుట్టుపక్కల ఉన్న ఇతర దేశీయ మొక్కలు ఎండిపోతున్నాయి. భూగర్భ జలమట్టం పడిపోయే ప్రమాదం కూడా పెరుగుతోందని పర్యావరణవేత్తలు చెబుతున్నారు.

**డ్రైనేజీ వ్యవస్థకు విఘాతం.. గోడలకు బీటలు**

ఈ చెట్ల వేళ్లు భూమి అడుగున ఉన్న డ్రైనేజీ పైపులు, కేబుల్ వైర్లను చుట్టేసి ధ్వంసం చేస్తున్నాయి. ఇళ్ల ప్రహరీ గోడల సమీపంలో పెరిగిన చెట్ల వల్ల వేళ్ల ఒత్తిడికి గోడలు బీటలు వారుతున్నాయి. రోడ్ల పక్కన ఉన్న ఫుట్‌పాత్‌లు కూడా దెబ్బతింటున్నాయి.

**నిషేధం ఉన్నా కొనసాగుతున్న నిర్లక్ష్యం**

ఇప్పటికే ప్రభుత్వం కోనో కార్పస్ నర్సరీలు, పెంపకాన్ని నిషేధించింది. అయినప్పటికీ కొన్ని ప్రాంతాల్లో రహదారుల మధ్యలో ఇంకా ఈ చెట్లనే కొనసాగిస్తున్నారు. కొత్తగా నాటే మొక్కల విషయంలో అధికారులు నిబంధనలు పాటించడం లేదని, పాత చెట్ల తొలగింపులో నిర్లక్ష్యం వహిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

స్వదేశీ మొక్కలకే ప్రాధాన్యం ఇవ్వాలిప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పర్యావరణానికి హాని చేస్తున్న కోనో కార్పస్ చెట్లను వెంటనే తొలగించాలని పర్యావరణ ప్రేమికులు కొల్లూరి నాగరాజు, బాబు డిమాండ్ చేస్తున్నారు. వీటి స్థానంలో ఆక్సిజన్‌ను అధికంగా విడుదల చేసే వేప, రావి, జమ్మి వంటి స్వదేశీ మొక్కలను నాటాలని కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి "కోనో కార్పస్ రహిత సమాజం" కోసం కఠిన చర్యలు చేపడతారో లేదో చూడాలి.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రంథాలయ దినోత్సవం మరియు పత్రికా మిత్రుల సన్మాన కార్యక్రమం



**గంభీరావుపేట మే 15 (ప్రజాజ్యోతి);** గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో శుక్రవారం రోజున ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో విద్యా వారోత్సవాల్లో భాగంగా ఐదో రోజు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి గారి అధ్యక్షతన కేజీ – పీజీ విద్యా సంస్థల గ్రంథాలయ కర్త శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో గ్రంథాలయం స్థాపించిన నాటి నుండి నేటి వరకు గ్రంథాలయంలో చదువుకొని ఉన్నత ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన దేవిశ ఏ డబ్ల్యూ ఇ ఉద్యోగం, తిరుపతి స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగము, ఏ. రవి ఎస్ జి టి ఉద్యోగము వంటి పలువురు ప్రభుత్వ ఉద్యోగులను సన్మానించడం జరిగింది ఆ ఉద్యోగులు మాట్లాడుతూ ఈ గ్రంథాలయంలో ఉన్నటువంటి మెటీరియల్ ఆధారంగానే తాము ఉన్నత ఉద్యోగాలు సంపాదించామని ఉద్యోగులు తెలిపారు ఉన్నత ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించాలనే కోరికతో లైబ్రరీ సదుపాయలను సమర్థవంతంగా వినియోగించుకొని ఉద్యోగాలు సంపాదించినటువంటి వారి అనుభవం మీకు స్ఫూర్తి కావాలని లైబ్రరీలో చోటు ఉన్న మిగతా ఉద్యోగస్తులకు ప్రిన్సిపాల్ తెలియజేశారు అనంతరం పాత్రికేయ మిత్రుల సమావేశ కార్యక్రమం నిర్వహించి తమ కళాశాల కార్యక్రమాల గురించి సౌకర్యాల గురించి తెలియజేస్తూ ప్రతిరోజు పత్రిక రూపంలో వివరిస్తున్న అందరి పాత్రికేయుల కృషిని అభినందిస్తూ అందుబాటులో ఉన్న అందరి పాత్రికేయులను శాలువతో సత్కరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్. ఎం ప్రభాకర్, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్. వై. ఆంజనేయులు, ఎన్ ఎస్ ఎస్ పి ఓ పాక ధర్మపురి, టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్ జె. శ్రావణ్, స్కాలర్షిప్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ ఆదివిష్ణువు, డబ్ల్యూ ఈ సి కోఆర్డినేటర్ వి. వాణి, డాక్టర్ కె.వి. బిక్షమయ్య,మనోహర్, శ్రీనివాస్, కృష్ణ ప్రసాద్, మహేష్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, శంకర్ తదితర అధ్యాపకులు అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# ఇల్లంతకుంటలో రసమయి బాలకిషన్ జన్మదిన వేడుకలు



**ఇల్లంతకుంట మే 15(ప్రజజ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఇల్లంతకుంట మండల బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లె నర్సింహరెడ్డి ఆద్వర్యంలో మనకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించినారు ముఖ్య అతిథిగా రాజన్న సిరిసిల్లా జిల్లా జెడ్ పీ మాజీ వైస్ చైర్మేన్ సిద్దం వేణు హజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపినారు ఈ సందర్భంగా సిద్ధం వేణు మాట్లాడుతూ దేశంలో చాలామంది నాయకులు రాజకీయం చేస్తూ ఉంటారని అన్నారు. కాని కొందరు మాత్రమే ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ ప్రజలతో కలిసి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా జీవిస్తుంటారని అన్నారు. ఈ కోవకే రసమయి చెందుతారని అన్నారు. మానకొండూర్ మాజీ శాసన సభ్యులు రసమయి బాలకిషన్ రెండు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసి,రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ గా రెండుసార్లు పదవీ బాధ్యతలు నిర్వహిస్తున్న కొంచెం కూడా గర్వం కూడా కనిపించనీయకుండా తన పని తాను చేసుకుంటూ వెల్లిన మృదుస్వభావి అని అన్నారు. ఒక వైపు మానకొండూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి మరోవైపు పార్టీకి వెన్నుదన్నుగా నిలిచి నాయకులకు కార్యకర్తలకు సాధారణ జనానికి ఆపద కాలంలో అండగా నిలుస్తూ జనం మెచ్చిన నేతగా గుర్తింపు పొందారని అన్నారు. నాడు తెలంగాణ ఉద్యమం కొన సాగిస్తూనే రోజులలో ప్రజల కష్టాలు చూడలేక తెలంగాణ రాష్ట్ర సమితి లో చేరి కేసీఆర్ వెంట నడిచి తెలంగాణ సాధించేంత వరకు ధూందాం కార్యక్రమాలు రాత్రి పగలు తేడా.. లేకుండా నిర్వహిస్తూ నిద్రాహారాలు లేకున్నా నిద్రలేని రాత్రులు ఎన్నో గడిపి ఉద్యమాన్ని దగ్గరుండి నడిపించారని అన్నారుమానకొండూర్ నియోజకవర్గ పరిధిలో శాసన సభ్యులుగా ఉన్నని రోజులు ఏ ఇంట్లో ఏ కష్టం వచ్చినా తెలుసుకొని మరి సాయం చేసిన గొప్ప మనసున్న వ్యక్తి రసమయి అని అన్నారు.. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు,నాయకులు పాల్గొన్నారు..

# ఇల్లందకుంటలో ఉచిత మెగా వైద్య శిబిరం




**ఇల్లందకుంట మే 15(ప్రజాజ్యోతి):** ఇల్లందకుంట లో గంగిశెట్టి మధునమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు డా. గంగిశెట్టి జగదీశ్వర్ తెలిపారు. గ్రామ పంచాయతీ ఆవరణంలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ సురేష్ ప్రారంభించారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించారు. సుమారు 150 మందికి పైగా రోగులకు నిపుణులైన వైద్యులు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, ఈసీజీ, 2డీ ఎకో వంటి కీలక పరీక్షలు చేసి తక్షణ నిర్ధారణ చేశారు. రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం తమ సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. పండుగలు, సెలవులు అనే తేడా లేకుండా 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. అవసరమైతే రోగులను కరీంనగర్‌లోని మెడికవర్ ఆసుపత్రికి తరలించి ఆధునిక వైద్యం అందిస్తామని చెప్పారు. గ్రామ సర్పంచ్ సురేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఉచితంగా నాణ్యమైన వైద్య సేవలు అందించిన మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిబిరంలో మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, అబ్దుల్ వకీల్, శ్రీకాంత్, వార్డ్ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో బక్రీద్ అలర్ట్

## చెక్‌పోస్టుల వద్ద పోలీసుల కట్టుదిట్టమైన తనిఖీలు



**కరీంనగర్ క్రైం,మే 15,ప్రజాజ్యోతి:** రాబోయే బక్రీద్ పండుగ నేపథ్యంలో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీసులు అప్రమత్తమయ్యారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు అక్రమ రవాణాను అడ్డుకునేందుకు సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి తనిఖీలను ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం గురువారం అర్ధరాత్రి మొగ్దుంపూర్ చెక్‌పోస్టును ఆకస్మికంగా పరిశీలించారు. అక్కడ విధుల్లో ఉన్న సిబ్బందికి తగిన భద్రతా పరికరాలు,లైటింగ్, రిఫ్లెక్టర్ జాకెట్లు పూర్తిస్థాయిలో లేవని గుర్తించిన సీపీ వెంటనే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి చెక్‌పోస్టు వద్ద మూడు టార్చ్ లైట్లు, మూడు ఎల్‌ఈడీ బాటన్లు,విజిల్స్,సీసీటీవీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. రాత్రి వేళల్లో విధులు నిర్వహించే సిబ్బంది రిఫ్లెక్టర్ జాకెట్లు ధరించాల ని,అనుమానాస్పద వాహనాల వివరాలు నమోదు చేసేందుకు ప్రత్యేక రిజిస్టర్లు నిర్వహించాలని ఆదేశించారు. పండుగ సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా,చట్టవిరుద్ధ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యమని సీపీ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చెక్‌పోస్టుల వద్ద విధుల్లో ఉన్న పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు.

# నాగం పేటలో బడిబాట కార్యక్రమం



**గంభీరావుపేట మే 15 (ప్రజాజ్యోతి);** గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామంలో శుక్రవారం రోజున బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఇంటిటా తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలోని చదివించాలని విద్యార్థులు తల్లిదండ్రులను కోరారు. కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ర్యాలీ నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నుండి ర్యాలీని ప్రారంభించారు. బడి ఈడు పిల్లల్ని బడిలో చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని,. ప్రతి చిన్నారి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నూరు శాతం నమోదు సాధించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల ఎల్లయ్య, ప్రాథమిక పాఠశాలశ్రీనివాస్, మరియు ఉపాధ్యాయ బృందము, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత పోలీస్ క్రీడల్లో ఏసీపీ మాధవి సత్తా



**కరీంనగర్ క్రైం,మే15,ప్రజాజ్యోతి:** ఉత్తరప్రదేశ్ రాష్ట్ర రాజధాని లక్నోలో ఈనెల 9 నుంచి 13 వరకు నిర్వహించిన ప్రతిష్టాత్మక "అఖిల భారత పోలీస్ క్రీడా పోటీలు"లో హుజూరాబాద్ ఏసీపీ వి. మాధవి అద్భుత ప్రతిభ కనబరిచి నాలుగు పతకాలను కైవసం చేసుకున్నారు. టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్ విభాగాల్లో రాణించి కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌కు జాతీయ స్థాయిలో కీర్తి తీసుకొచ్చారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి పాల్గొన్న పోలీస్ అధికారుల మధ్య జరిగిన గట్టి పోటీలో మాధవి తన ప్రతిభతో ఆకట్టుకున్నారు. టేబుల్ టెన్నిస్ జి.ఓ. 50ం మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో రజత పతకం సాధించగా, జి.ఓ. 40ం మిక్స్‌డ్ డబుల్స్, ఎన్.జి.ఓ. మిక్స్‌డ్ డబుల్స్ విభాగాల్లో కాంస్య పతకాలు దక్కించుకున్నారు. అలాగే బ్యాడ్మింటన్ జి.ఓ. 50ం మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో మరో కాంస్య పతకం సాధించి మొత్తం నాలుగు పతకాలతో సత్తా చాటారు. జాతీయ స్థాయిలో ఒకేసారి రెండు క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించడం విశేషమని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం కొనియాడారు. విధి నిర్వహణలో బిజీగా ఉంటూనే క్రీడల పట్ల మక్కువతో కఠోర శ్రమ చేసి ఈ విజయాన్ని అందుకోవడం ఇతరులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సహచర అధికారులు, సిబ్బంది కూడా ఏసీపీ మాధవిని అభినందించారు.

# ప్రజా అభిప్రాయ సేకరాణ



**గంగాధర మే 15: (ప్రజా జ్యోతి)** గంగాధర మండలం నారాయణ పూర్ గ్రామంలో నారాయణ పూర్ రిజర్వాయర్ కట్ట ఎత్తు పెంపులో భాగంగా ముంపునకు గురవుతున్న ఇండ్లు మరియు ఇంటి స్థలాలను గుర్తించి, వివరాలను మరొక్కసారి అన్ని శాఖల సమన్వయముతో కరీంనగర్ డిప్యూటీ కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, పునః పరిశీలన చేశారు. గ్రామస్తులందరూ కలసి కట్ట వెడల్పును విరమించుకొని గ్రామము మొత్తాన్ని ముంపుగా ప్రకటించాలని జిల్లా కలెక్టర్కు ఇచ్చిన వినతి పత్రాన్ని అనుసరించి ముగ్గురు సభ్యులచే విచారణ జరిపిస్తామని కలెక్టర్ ఇచ్చిన హామీ మేరకు ప్రజాభిప్రాయ సేకరణ జరపడం జరిగిందని అధికారులు పేర్కొన్నారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో గ్రామస్థులందరూ.. ముంపు గ్రామంగా ప్రకటించాలని కోరిన మేరకు ప్రత్యేక భూసేకరణ అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్ మాట్లాడుతూ.. ప్రజాభిప్రాయానికి అనుకూలంగా కలెక్టర్ సభ్యుల బృందం నివేదికను రూపొందించడం జరుగుతుందని అధికారులు గ్రామస్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దీకొండ బాబ లక్ష్మి – మధు, రూరల్ ఏసీపీ విజయ్ కుమార్, ఇరిగేషన్ డి.ఈ, ఏ.ఈ, ఎంపీడీఓ రాము, పంచాయతీ అధికారులు, నయాబ్ తహశీల్దార్ కళావతి, నిఖిల, సర్వేయర్ రాకేష్, గిర్ధవర రజినీకాంత్ రెడ్డి, పం. కార్యదర్శి, ఉప సర్పంచ్, మాజీ సర్పంచ్ జాకీర్ హుస్సేన్, దామోదర్ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు..

## పుస్తకాలు మనిషినేస్తాలు మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్



**మంథని, మే 15 (ప్రజాజ్యోతి):** మనిషికి పుస్తకాలను మించిన స్నేహితులు లేరని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ అన్నారు. మంథని బాలికల జూనియర్ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం జరిగిన లైబ్రరీ డే లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపూర్ణ జ్ఞానాన్నీ అందించేది పుస్తకాలే అన్నారు. నేటి కాలంలో డిజిటల్ మాయలో పడి పుస్తకాలకు అందరూ దూరం అవుతున్నారని ప్రతి ఒక్కరూ రోజు ఒక గంట సేపు ఏదైనా ఒక పుస్తకం చదివేందుకు ప్రయత్నించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముసుకుల సహేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మనోహర్, కౌన్సిలర్లు పెంటరీ రాజు, మారూపాక నిహారిక, జంబోజు శ్రీమతి సమ్మయ్య, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రూ. 80 లక్షలతో వైకుంఠ ధామానికి రక్షణ గోడ.. స్థలాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

### ఆది శ్రీనివాస్ నాయకత్వం లో వేములవాడ రూపురేఖలు మారుస్తాం: పుల్కం రాజు

### పట్టణ ప్రగతిలో ప్రజలంతా భాగస్వాములు కావాలి..



**వేములవాడ,మే,15:ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణంలోని ఎల్లమ్మ దేవస్థానం ప్రాంతంలో గల స్వజాల బావి ప్రక్కన వైకుంఠ ధామానికి 80 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న వైకుంఠ ధామం (స్మశాన వాటిక) కాంపౌండ్ వాల్ నిర్మాణ స్థలాన్ని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు స్థానిక కౌన్సిలర్ అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థల లభ్యతను ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక సహకారంతో పట్టణాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలిపి, ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పట్టణ ప్రగతిలో ప్రజలు, మున్సిపల్ యంత్రాంగం భాగస్వాములు కావాలని, అభివృద్ధి పనులకు అందరూ పూర్తి స్థాయిలో సహకరించాలని ఆయన కోరారు. ?స్థల పరిశీలన అనంతరం పుల్కం రాజు మున్సిపల్ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై సుదీర్ఘంగా మాట్లాడారు. వేములవాడ పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులతో పాటు స్థానిక పట్టణ ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ప్రస్తుత పాలకమండలి పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ ఆధునికీకరణ, అంతర్గత సిమెంట్ రోడ్ల నిర్మాణం, తాగునీటి సరఫరా మెరుగుపరచడం వంటి అత్యవసర పనులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. ముఖ్యంగా నాలుగో వార్డులో సుమారు 80 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన స్మశాన వాటిక కాంపౌండ్ వాల్ పనులను ఎలాంటి అలసత్వం లేకుండా, నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గతంలో పెండింగ్‌లో ఉన్న అనేక సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నామని, రాబోయే రోజుల్లో వేములవాడ రూపురేఖలు మారబోతున్నాయని చెప్పారు. ?ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారని, ఆయన నాయకత్వంలో పట్టణానికి మరిన్ని నిధులు తీసుకురావడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పుల్కం రాజు తెలిపారు. వార్డుల వారీగా ప్రజల నుంచి వస్తున్న వినతులను పరిశీలించి ప్రాధాన్యత క్రమంలో నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించి పనుల పురోగతిని పర్యవేక్షించాలని, ఎక్కడా అవినీతికి తావులేకుండా పారదర్శకంగా పనులు జరగాలని సూచించారు. ప్రజలు కూడా తమ వార్డుల్లో జరుగుతున్న పనులను గమనిస్తూ, పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడంలో మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని, పన్నులను సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పుల్కం రాజు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, స్థానిక కౌన్సిలర్లు తోటరాజు, కొండ రాజశేఖర్, మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ సంపత్ రెడ్డి, మున్సిపల్ వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కుల రక్షణ అందరి బాధ్యత

- బాల్య వివాహాలతో జరిగే ఇబ్బందులపై అవగాహన కల్పించాలి
- బాల కార్మిక వ్యవస్థ ఉండవద్దు
- బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి
- బాలల హక్కుల పరిరక్షణపై రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సర్పంచులు, మున్సిపల్ వార్డ్ సభ్యులు, అంగన్వాడీ టీచర్లకు అవగాహన కార్యక్రమం



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మే -15 (ప్రజాజ్యోతి)** బాలల హక్కుల రక్షణ అందరి బాధ్యతని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. స్త్రీ, మహిళా, శిశు, వృద్ధుల, దివ్యాంగుల, ట్రాన్స్ జెండర్స్ ల సంక్షేమ శాఖ ఆద్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో బాలల హక్కుల పరిరక్షణపై రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సర్పంచులు, మున్సిపల్ వార్డ్ సభ్యులు, అంగన్వాడీ టీచర్లకు అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే, బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు వచన్ కుమార్ రెడ్డి, బండి అపర్ణ, మర్రిపల్లి చందన, గోగుల సరిత, వందన గౌడ్, ప్రేమలత అగ్రవాల్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పిల్లల రక్షణ.. సమాజం బాధ్యత టోల్ ఫ్రీ నంబర్లతో రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. కిశోర బాలికలకు శిక్షణ ఇచ్చేందుకు కుట్టు మిషన్ అందజేశారుబాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డుల్లో బాలల హక్కుల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేయాలని, బాల్య వివాహాలతో కలిగే ఇబ్బందులపై అవగాహన కల్పించాలని, బాల్య వివాహాలు అడ్డుకోవాలని సూచించారు. పాఠశాలల్లో డ్రాప్ ఔట్లు ఉండవద్దని, ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో సౌకర్యాలపై వివరించి.. ప్రవేశం కల్పించాలని ఆదేశించారు. బాల కార్మిక వ్యవస్థ ఉండవద్దని స్పష్టం చేశారు.
గ్రామ పంచాయతీ అభివృద్ధితోపాటు ప్రతి నెలా సమావేశం ఏర్పాటు చేసి.. బాలల స్థితిగతులు, ఇబ్బందులు గుర్తించాలని సూచించారు. 1098 హెల్ప్ లైన్ వినియోగించుకోవాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. పిల్లలకు వ్యాక్సిన్లు ఇప్పించాలని సూచించారు. బాలలే దేశ భవిష్యత్ అని, అందరి సహకారంతోనే ప్రతి సామాజిక రుగ్మతలోని నిర్మూలించవచ్చని పేర్కొన్నారు. మగ, ఆడపిల్లల ఇద్దరం సమానమని స్పష్టం చేశారు. ప్రతి వివాహం నమోదు కావాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో సౌకర్యాలపై వివరించాలని తెలిపారు. ఆరు ఏండ్లలోపు పిల్లలు చేర్పించాలని ఆదేశించారు. స్థానిక సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. బాల బాలికలకు అవగాహన కల్పించాలని, చదువుతోనే సామాజిక. ఆర్థిక మార్పు సాధ్యమని తెలిపారు.

ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.
18 ఏండ్ల లోపు బాల, బాలికలను కమిటీలు సంరక్షించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని తెలిపారు. జిల్లాలో 100కు పైగా అంగన్వాడీ ల భవనాలు నిర్మిస్తున్నామని వెల్లడించారు. ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు.
బాలలపై వేధింపులు, బాల్య వివాహాలు నిరోధించాలని ఆదేశించారు. సర్పంచులు అంగన్వాడి కేంద్రాలు, స్కూల్స్ లో సందర్శించాలని సూచించారు. గ్రామ అభివృద్ధి, సంక్షేమంతోపాటు చిన్నారులు హక్కుల రక్షణకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. బాల్య వివాహాలు నిరోధానికి ప్రభుత్వ అనేక పథకాలు అమలు చేస్తుందని వివరించారు.

**వేగంగా ధాన్యం కొనుగోళ్లు**

జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేగంగా కొనుగోలు చేస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొంటామని స్పష్టం చేశారు. ధాన్యం తరలింపునకు లారీలు, ట్రాక్టర్లు, వ్యాన్లు అందుబాటులో పెట్టామని, ఇప్పటి వరకు 40 శాతానికి పైగా కొనుగోలు చేశామని తెలిపారు.
ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ..
బాలల హక్కుల పరిరక్షణ కోసం పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కార్మిక శాఖ అధికారులతో కలిసి ఆపరేషన్ ముస్కాన్ నిర్వహించి.. బాల కార్మికులకు విముక్తి కల్పించామని తెలిపారు. షి టీమ్ లు ఏర్పాటు చేసి.. మహిళల భద్రతకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు స్వరూపారెడ్డి, రాములు నాయక్, రాజు, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, జిల్లా సంక్షేమ శాఖ అధికారి



# అంజన్ కుమార్ జన్మదిన వేడుకలు



**కరీంనగర్ కలెక్టరేట్, మే 15 (ప్రజాజ్యోతి )** కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు, కార్పొరేటర్ అంజన్ కుమార్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నేడు నగరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు నగరంలోని పలు ప్రాంతాల్లో పుట్టినరోజు కేక్ కట్ చేయడంతో పాటు అన్నదానాలు మజ్జిగ పంపిణీ మిఠాయిల పంపిణీ లాంటి కార్యక్రమాలు చేపట్టి అంజన్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా “అంజన్ కుమార్ కార్పొరేటర్‌గా, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారు. డివిజన్ అభివృద్ధితో పాటు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నారు. రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కరీంనగర్ నగరంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ఆయన చేస్తున్న కృషి అభినందనీయం” అని కొనియాడారు. ఎస్. ఆర్. ఆర్. కళాశాల మైదానంలో కాంగ్రెస్ నాయకులు వీరదేందర్ పటేల్ ఆధ్వర్యంలో వాకర్స్ తో కలిసి కేక్ కట్ చేసి అనంతరం వాకర్స్ కు రాగి జావా పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ గంట కళ్యాణి శ్రీనివాస్, మహమ్మద్ ఇమ్రాన్, పెంట శేఖర్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు హాజరైనారు 25వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ గంట కళ్యాణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వైద్యుల అంజన్ కుమార్ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ నేతలు మల్లికార్జున రాజేందర్, వరాల నరసింగం, సరిల్ల ప్రసాద్, పడిశెట్టి భూమయ్య, చాడగొండ బుచ్చిరెడ్డి, పర్వత మల్లేశం, గుమ్మడి రాజకుమార్, కాంతారా జగన్ రెడ్డి, ఆకుల ఉదయ్, కల్లపల్లి బాలరాజు, గంట శ్రీనివాస్, మడుపు మోహన్, గడ్డం శ్రీరాములు, దుగ్గు మహేందర్, బొమ్మ ఈశ్వర్ గౌడ్ తదితరులు మున్సిపల్ కార్పొరేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వైద్యుల అంజన్ కుమార్ హాజరై స్వయంగా కట్ చేశారు. కార్పొరేషన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కంకణాల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఇందిరా చౌక వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కార్పొరేటర్లు వరాల నరసింగం, పర్వతాల మల్లేశం, ఆకుల నందిని ఉదయ్ తో పాటు పలుకు కాంగ్రెస్ నేతలు హాజరై కేక్ కట్ చేశారు. నగర కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు అహ్మద్ అలీ ఆధ్వర్యంలో కరీముల్లా షా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారుయూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ఫహద్ ఆధ్వర్యంలో మంచిర్యాల చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమానికి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్యాం సుందర్ రెడ్డి హాజరై ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పుట్టినరోజు కేక్ కట్ చేశారుకార్పొరేషన్ కాంగ్రెస్ కార్యదర్శి సిరిపురం మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో టవర్ సర్కిల్ వద్ద చిరు వ్యాపారులకు వినియోగదారులకు మజ్జిగ పంపిణీ చేసినారు కార్పొరేషన్ కాంగ్రెస్ కార్యదర్శి పిట్టల సంతోష్ ఆధ్వర్యంలో మంచిర్యాల చౌరస్తా వద్ద అన్నదానం నిర్వహించినారు. కార్పొరేషన్ కాంగ్రెస్ నాయకులు ఇమ్రాన్ గని, ఆసిఫ్, సర్వర్ ఆధ్వర్యంలో నాకా చౌరస్తా వద్ద కేకు కటింగ్ చేసి స్థానికులకు పంపిణీ చేశారు. మాజీ కరీంనగర్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో రాజీవ్ చౌక్ వద్ద కేక్ కటింగ్ చేసి పార్టీ శ్రేణులతో కలిసి సంబరాలు జరిపారు. యూత్ కాంగ్రెస్ నేత కొండా హరీష్ ఆధ్వర్యంలో టవర్ సర్కిల్ వద్ద వ్యాపారస్తులకు, వినియోగదారులకు అల్పాహారం పంపిణీ చేశారు 16వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ కాంతార జగన్ రెడ్డి ఆధ్వర్యంలో మల్కాపూర్ లో కేక్ కటింగ్ చేయడం జరిగింది.

కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ వరాల నరసింగం ఆధ్వర్యంలో శాతవాహన యూనివర్సిటీలో ఏర్పాటుచేసిన అంజన్ కుమార్ పుట్టినరోజు వేడుకలకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుండాటి శ్రీనివాస్ రెడ్డి, పర్వత మల్లేశం, హస్తపురం తిరుమల, రమేష్, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కొత్తపల్లి మండల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అర్బన్ డిసిసి కార్యదర్శితో పాటు పలువురు నాయకులు హాజరై పార్టీ శ్రేణుల సమక్షంలో కేక్ కట్ చేసినారు. ఈ కార్యక్రమంలో దుబ్బాసి కుమార్, పొన్నం శ్రీనివాస్, యాస్వాద రాజు, జేరిపోతుల వాసు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో నాయకులు మడుపు మోహన్, నేహాల్ అహ్మద్, వంగల విద్యాసాగర్, ఆకుల ఉదయ్, ఎస్ ఏ మోసిన్, బొబ్బిలి విక్టర్, అబ్దుల్ రహమాన్, మాదాసు శ్రీనివాస్, వసీం, నాగుల సతీష్, కుంభాల రాజకుమార్, మూల జైపాల్, ఆనంద్, గడప శ్రీనివాస్, అమీర్, మంద మహేష్, ఊకంటి రవీందర్ రెడ్డి, కూన దామోదర్, బషీరుద్దీన్, చర్ల పవన్, బొమ్మ ఈశ్వర్ గౌడ్, గడ్డం శీను, పొన్నం శ్రీనివాస్, గడ్డం శ్రీరామ్, దుబాసి కుమార్, కలీముద్దీన్, సింగిరెడ్డి రాంరెడ్డి, స్వప్నశ్రీ, అందే శంకర్, లాయికు, మాజీద్ అలీ ఖాన్, ఇరుముల్ల మల్లేశం, ఒత్తిని చంద్రయ్య గౌడ్, హస్తపురం రమేష్, సుదర్శన్, దండిరవీందర్, పాషా, మంద మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ ను కలిసిన నూతన అధ్యక్షులు



**తిమ్మాపూర్ మే 15 (ప్రజాజ్యోతి ) :-** నూతనంగా నియామకమైన మండల కాంగ్రెస్ పర్టీ అధ్యక్షులు శుక్రవారం హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి నియామకాలపై కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షులను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, గన్నేరువరం మండల పార్టీ అధ్యక్షుడు బొడ్డు సునీల్, బెజ్జంకి మండల పార్టీ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, ఇల్లంతకుంట మండల పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డితోపాటు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, పార్టీ మాజీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు ఇటీవల తాళ్లపల్లి సంపత్ గౌడ్, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, అలువాల కోటి, ఎం. ఓదెలు గౌడ్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, బండి మల్లేశం, వి. శ్రీనివాస్ గౌడ్, కోంద్ర సురేష్, బైర సంతోష్, శానగొండ శ్రావణ్ కుమార్, మధుసూదన్ రెడ్డి, డాక్టర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు డీఎంహెచ్ఓ కార్యాలయ సస్పెండ్ అధికారులపై విచారణ

**–విచారణ అధికారిగా జిల్లా ఫైర్ ఆఫీసర్ డి. అనిల్ కుమార్ నియామకం**




**పెద్దపల్లి ప్రతినిధి, మే 15 ప్రజా జ్యోతి;** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సూపరింటెండెంట్ ఎం. డి. అజీమ్ ఖాన్, సీనియర్ అసిస్టెంట్ ఓ. రాములను గత నెల 23న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా వారిపై వచ్చిన ఆరోపణలపై శాఖాపరమైన విచారణను శనివారం నిర్వహించనున్నారు. ఈ విచారణ కోసం జిల్లా ఫైర్ ఆఫీసర్ డి. అనిల్ కుమార్‌ను విచారణ అధికారిగా నియమించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో విచారణ చేపట్టనున్న నేపథ్యంలో సస్పెండ్ అయిన అధికారులతో పాటు ఫిర్యాదు చేసిన ల్యాబ్ టెక్నీషియన్లకు సమాచారం పంపించినట్లు తెలిసింది. కాగా, పెద్దపల్లి జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కొత్తగా నియమితులైన ల్యాబ్ టెక్నీషియన్ల జీత బిల్లులను ×ఖీమీ పోర్టల్‌లో ప్రాసెస్ చేయడం కోసం సంబంధిత అధికారులచే నగదు డిమాండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదులపై ప్రాథమిక విచారణ చేపట్టగా, సూపరింటెండెంట్ ఎం. డి. అజీమ్ ఖాన్, సీనియర్ అసిస్టెంట్ ఓ. రాము జీత బిల్లుల తయారీ, ప్రాసెసింగ్ విషయంలో అక్రమాలు, అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు గుర్తించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ల్యాబ్ టెక్నీషియన్ల నుంచి నగదు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు రావడంతో పాటు పలు అవకతవకలు వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు. దీనితో సంబంధిత అధికారులపై శాఖాపరమైన చర్యలు ప్రారంభించి, అందుబాటులో ఉన్న సాక్ష్యాధారాల ఆధారంగా ఇద్దరినీ తక్షణ ప్రభావంతో సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సస్పెన్షన్ కాలంలో ముందస్తు అనుమతి లేకుండా హెడ్‌క్వార్టర్స్‌ను వీడరాదని, నిబంధనల ప్రకారం సబ్సిస్టెన్స్ అలవెన్స్ చెల్లించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇప్పుడు జరగనున్న శాఖాపరమైన విచారణలో ఫిర్యాదుదారులు, సంబంధిత అధికారులు హాజరుకానుండటంతో ఈ వ్యవహారం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

## ఆధునిక సాగు విధానాలతో ఖర్చులు తగ్గించాలి



**బోయినిపల్లి, మే15( ప్రజా జ్యోతి)** బోయినిపల్లి మండలం, దేశాయిపల్లి గ్రామంలో వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతిక విధానాలు మేలైన యాజమాన్య పద్ధతులను పాటిస్తూ సాగు ఖర్చులను తగ్గించి అధిక ఫల సాయంతో మంచి ఆదాయాన్ని పొందవచ్చని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లు రైతులకు సూచించారు. దేశాయిపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో శుక్రవారం ఏర్పాటు చేసిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో సిరిసిల్ల వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు ప్రొఫెసర్ డాక్టర్. జె. సురేష్ డాక్టర్. ఎం. శ్రీజ మండల వ్యవసాయ అధికారి కె. ప్రణీత లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంటల సాగులో యూరియా వినియోగాన్ని తగ్గించాలని సూచించడం జరిగింది. విచక్షణారహితంగా ఎరువులను, రసాయన ఎరువులను పురుగుమందులను వాడవద్దని తద్వారా నేల, నీరు కలుషితమవుతుందని సూచించారు. సేంద్రియ వ్యవసాయాన్ని చేపట్టడం ద్వారా ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులను పొందవచ్చని వారు సూచించారు. వరి పంటతో పాటు ఇతర పంటలైన చిరుధాన్యాలు జొన్న, సజ్జ, పప్పు ధాన్యాలు అయిన మినుము పెసర నూనే గింజల పంటలైన పొద్దుతిరుగుడు, వేరుశనగ, నువ్వులు వంటి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో దేశాయిపల్లి గ్రామ సర్పంచ్ నిమ్మ భాగ్యలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి రజిత వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు బి. అనిల్, పి. శ్రీధర్ అభ్యుదయ రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యం లో ఐకెపి సెంటర్ల సందర్శన.



**వేములవాడ, మే, 15: ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణములో బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షులు రాపెల్లి శ్రీ ధర్ ఆధ్వర్యంలో ఐ కె పి సెంటర్ లను సందర్శించి శ్రీధర్ మాట్లాడు తూ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రైతును రాజు చేద్దాం అని మాటల్లో చెప్పడమే తప్ప రైతుల కష్టాలను పట్టించుకున్న పాపాన పోవడం లేదని మండిపడ్డారు మొన్నటి వరకు కూడా రైస్ మిల్లుల సందర్శన అని లారీలు రెడీ పెట్టినమని పేపర్ ప్రకటనలు ప్రెస్ ప్రకటనలు ఇచ్చిన అధికారులు స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ వైపు గత 15 రోజుల నుంచి ఇక్కడ రైతులు వడ్లు ఆరబోసుకుంటూ ఎదురుచూస్తున్నది కనిపించట్లేదని అన్నారు వెంటనే ఇక్కడ ఉన్న వడ్లకు సరిపడా లారీలను కూలీలను ఏర్పాటు చేసి లోడింగ్ చేపియాలని అన్నారు అలాగే ఒక్కొక్క రైస్ మిల్ వద్ద అన్ లోడింగ్ లో ఉన్న లారీలను అన్లోడ్ చేపించి రైతులకు మేలు చేయాలని లేదంటే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం ఏర్పాటు చేస్తామని అన్నారు నాయకులు రేగుల శ్రీకాంత్ రేగుల మల్లికార్జున్ కట్కం శ్రీనివాస్ మాటాడుతూ ప్రభుత్వం వెంటనే లారీలను ఏర్పాటు చేసి కొనుకోలు చేయాలని ఫోటోలకు పోజులు ఇస్తూ జిల్లా వ్యాప్తంగా 234 ఐకెపి సెంటర్లు ప్రారంభించిన ఫోజులకు మాత్రమే అన్నట్లు ఉంది అన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వంగల శ్రీనివాస్ నాయకుల గుడిసె మనోజ్ పిన్నింటి హనుమన్లు ఆకుల దాము అన్నం నరసయ్య రేనీ కింద అశోక్ వాసం మల్లేశం బుర్ర మనీష్ తదితరుల పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలోకి మాజీ ఎంపీపీ



**ఇల్లంతకుంట మే 15 (ప్రజజ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల మాజీ ఎంపీ పీ సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి శుక్రవారం రోజు ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి తాజా మాజీ ఎంపీ పీ ఉట్కూరి వెంకటరమణ రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ భవన్లో టి పి సి సి ఎస్ సి సెల్ చైర్మన్ మనకొండూర్ ఎం ఎల్ ఏ కవ్వంపెల్లి సత్యనారాయణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు ఈ సందర్భంగా ఏం ఎల్ ఏ కవ్వంపెల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రానున్న రోజుల్లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలోమాజీ ఏం పీ పి గుడిసె ఐలయ్య మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కేతిరెడ్డి నవీన్ రెడ్డి మండల కాంగ్రెస్ శ్రేణులు పాల్గొనారు

# ఇంటింటికి జనగణన



**గంభీరావుపేట మే 15 (ప్రజాజ్యోతి):** గంభీరావుపేట మండల కేంద్రంలో శుక్రవారం రోజునజనగణన 2027 లో భాగంగా ఎన్యూమరేటర్లు ఇంటికి తిరుగుతూ 33 ప్రశ్నలు కుటుంబ సభ్యులను అడిగి వివరాలు తెలుసుకొని జనగణనలో నమోదు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రమ, ఎనిమరేటర్ అంబేద్కర్, శివ కుమారస్వామిలు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో రీడింగ్ రూమ్ ప్రారంభం



**ధర్మారం,మే15(ప్రజాజ్యోతి న్యూస్):**ధర్మారం ఆదర్శ పాఠశాలలో మండల యువత,విద్యార్థినీ విద్యార్థుల కోసం ప్రత్యేక రీడింగ్ రూమ్‌ను ప్రారంభించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్ తెలిపారు.తెలంగాణ విద్యా వారోత్సవాల సందర్భంగా ఈ రీడింగ్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.పాఠశాల విద్యార్థులతో పాటు ధర్మారం, ఎండపల్లి మండలాలకు చెందిన నిరుద్యోగ యువత మరియు పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు ఉపయోగపడే విధంగా అన్ని రకాల సౌకర్యాలతో ఈ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు.విద్యార్థుల విద్యాభ్యాసానికి సంబంధించిన పుస్తకాలతో పాటు పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలను కూడా రీడింగ్ రూమ్‌లో ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అందరికీ రీడింగ్ రూమ్ అందుబాటులో ఉంటుందని తెలిపారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు, నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్ ఒక ప్రకటనలో కోరారు.

## మల్యాల గ్రామ. ప్రభుత్వ ఉద్యోగులకు .ఘన సన్మానం.



**కాల్వ శ్రీరాంపూర్ మే 15 (ప్రజా జ్యోతి)** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మల్యాల గ్రామని కి చెంది ప్రభుత్వ ఉద్యోగంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న మొరం ముఖేష్. రైల్వే ఉద్యోగం చేస్తున్న గడబోయిన రాజేందర్. ఆర్మీలో ఉద్యోగం చేస్తున్న ఏ రెడ్డి మనోహర్ రెడ్డి లను. బసవత్తుల జ్ఞానేంద్ర చారి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున .శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో. శ్రీనివాస్. ఎండి. హాజరత్ .నల్ల జోష్ణ దేవి .గడ్డం భాగ్యలక్ష్మి. భూపతి .హరిత. మారం శీర్ష. ఉప్పుల పద్మ .తదితరులు పాల్గొన్నారు.

## చామనపల్లిలో నూతన మోటార్ ప్రారంభం

**ధర్మారం,మే15(ప్రజాజ్యోతి న్యూస్):** చామనపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఎస్సీ కాలనిలో తాగునీటి సమస్య పరిష్కారానికి నూతన మోటార్‌ను ఏర్పాటు చేశారు.కాలనీలోని రామస్వామి ఇంటి ఆవరణలో ఉన్న బోర్‌వెల్ వద్ద నీటి ఎద్దడి తీవ్రంగా ఉండటంతో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కొత్త మోటార్ బిగించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ పంప్‌సెట్‌ను గ్రామ సర్పంచ్ వేల్పుల రేవతి నాగరాజు ప్రారంభించారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ తీగుల్ల కవిత సతీష్ రెడ్డి, వార్డు సభ్యులు బుసరాజుల శ్రీనివాస్, మందపెల్లి సాయి, రాపెల్లి శ్రీకాంత్, బేధగం హారిక అంజయ్య, నిట్టు లక్ష్మి రాయలింగు, తిగుళ్ల రవళి కిరణ్, దాసరి సాగర్, గ్రామ కార్యదర్శి మహేందర్, గ్రామపంచాయతీ సిబ్బంది, స్థానిక ప్రజలు మరియు నాయకులు పాల్గొన్నారు.గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని సర్పంచ్ రేవతి నాగరాజు తెలిపారు.



# వేములవాడలో దేశవ్యాప్త మెడికల్ షాప్ ల బంద్ కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న మెడికల్ షాప్ యజమానుల సంఘం నాయకులు

**వేములవాడ,మే,15:ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణం లో మందు లు షాప్ ల యజమానులు ఈ ఫార్మసీ విధానాన్ని రద్దుచేయాలి అన్నారు వేములవాడలో బంద్ కరపత్రాల ఆవిష్కరణ.రోగులకుఅవసరమైన ఔషధాలను విక్రయించే విధానంలో ఈ ఫార్మసీవిధానాన్నిరద్దు చేయాలని రాజన్నసిరిసిల్ల జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కోశాధికారి రైకన్నపాట శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వేములవాడలో దేశవ్యాప్త బంద్ కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఫార్మా రంగాన్ని ప్రభావితం చేస్తున్న పలు సమస్యలపై ఇప్పటికే విజ్ఞప్తులు చేసిన పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఈ ఫార్మసీ విక్రయాల ద్వారా ప్రజా ఆరోగ్యానికి ముప్పు ఉందని అన్నారు. ఆధునిక సాంకేతికతను అడ్డుపెట్టుకొని నకిలీ ప్రిస్క్రిప్షన్ ల ద్వారా ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ముప్పు ఉందని హెచ్చరించారు. వీటిపై చర్యలు తీసుకోవాలని కోరిన స్పందించడం లేదని ఆరోపించారు. కోవిడ్ కాలంలో జారీ చేసిన తాత్కాలిక నోటిఫికేషన్ ను ఉపసంహరించుకోవడమే కాకుండా, దేశంలో ఈ ఫార్మసీ విధానాన్ని కూడా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేటుల అనైతిక డిస్కౌంట్ లను అరికట్టేందుకు నూతన విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మందుల



దుకాణాల యజమానుల సమస్యలపై ఈనెల 20వ తేదీన దేశవ్యాప్తంగా బబంద్ లో భాగంగా వేములవాడలో కూడా దుకాణాలను బంద్ చేసి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ షాపుల యజమానులు నగుబోతు రమేష్, బొడ్ల అజయ్, శ్రీనివాస్, మల్లేశం, బిక్షపతి, రాజు, బుచ్చిరెడ్డి, రాజేష్ తదితరులు ఉన్నారు.

# ధాన్యం తరలింపు, అన్ లోడింగ్ వేగవంతం చేయాలి:

### అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

### బోయినిపల్లి, మండలాల్లోని పలు గ్రామాల్లో రైస్ మిల్లులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ



**బోయినిపల్లి,మే 15 (ప్రజా జ్యోతి):** బోయినిపల్లి మండలం పలు గ్రామాలలో కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి సేకరించిన ధాన్యం మిల్లులకు తరలించడం, మిల్లుల్లో ఉన్న వాహనాలు న్ లోడింగ్ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. శుక్రవారం రైస్ మిల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాం, బోయినిపల్లి మండలం మాన్వాడ, కొదురుపాక, గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు, రైస్ మిల్లుల యజమానులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి సేకరించి తూకం వేసిన బస్తాలను వాహనాల ద్వారా మిల్లులకు వేగవంతంగా తరలించాలని, సంబంధిత కాంట్రాక్టర్లు వాహనాలు సమకూర్చి ఇబ్బందులు లేకుండా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేసుకుని సరిపడా టార్పాలిన్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలన్నారు. అందుబాటులో నిరుపయోగంగా ఉన్న గోదాములు వినియోగంలోకి తీసుకువచ్చి ధాన్యం నిల్వ చేసేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రత్యేకంగా మిల్లుల్లో హమాలీల సంఖ్య పెంచుకుని వాహనాల్లోని ధాన్యం బస్తాలను వేగంగా అన్ లోడింగ్ చేయాలని సూచించారు. మిల్లులను పర్యవేక్షించడానికి కేటాయించిన సిబ్బంది అన్ లోడింగ్ లో జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు.తనిఖీలో బోయినిపల్లి, తహసీల్దార్లు షరీఫుద్దీన్, తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను వేగవంతంగా పూర్తి చేయాలి

### : జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### గ్రౌండింగ్ పూర్తైన ఇందిరమ్మ ఇళ్లకు 5 రోజుల్లోపు శాంక్షన్ ఆర్డర్లు జారీ చేయాలి

### ఉపాధి హామీ పనుల్లో కార్మికుల సమీకరణ పెంచి మంజూరైన పనులను వేగంగా పూర్తి చేయాలి

### ప్రతి మండలంలో 10 నుంచి 15 ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

### ఎల్-3 నుంచి ఎల్-1 మార్పులు కచ్చితంగా నిబంధనల ప్రకారమే జరగాలి

### 2బిహెచ్‌కే ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక, కేటాయింపు ప్రక్రియ వేగవంతం చేయాలి

**ఇందిరమ్మ ఇండ్లు ఉపాధి హామీ పనులపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి ప్రతినిధి, మే 15 ప్రజా జ్యోతి;**జిల్లాలో ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఐడీఓసీ కార్యాలయంలో పంచాయతీల అభివృద్ధి, ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పనుల అమలు మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే 25 రోజుల్లో కార్మికుల హాజరు గణనీయంగా పెంచి, మంజూరైన పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా ఎంపీడీవోలు ఉపాధి హామీ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.నెలాఖరు వరకు ఎక్కువ మంది కార్మికులను సమీకరిస్తే అదనపు కాంపోనెంట్ నిధులు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి



మండలంలో కనీసం 200 మంది కార్మికులతో ఉపాధి హామీ పనులు నిర్వహించాలని, పాలకుర్తి, ముత్తారం, ఓదెల, సుల్తానాబాద్, పెద్దపల్లి, ధర్మారం మండలాల్లో కనీసం 150 నుంచి 200 మంది వరకు కార్మికుల హాజరు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతిరోజూ ఉదయం 5.30 గంటల నుంచి 6.30 గంటల మధ్య కార్మికుల మొబిలైజేషన్ జరిగేలా చూడాలని, ప్రతి మండలంలో సగటున 305 మంది వరకు హాజరు సాధించే లక్ష్యంతో పని చేయాలని తెలిపారు. కార్మికులు చేసిన పనికి ఎంత చెల్లింపు వచ్చిందో అదే రోజున స్పష్టంగా తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. కొన్ని మండలాల్లో ఆఫ్ కార్డుల సమస్యలు ఉన్నాయని గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఉపాధి హామీ పథకంలో ప్రధాన పనులు, ఎంఎంఎస్ నమోదు, సగటు హాజరు, అవసరమైన అభివృద్ధి పనులు సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ముత్తారం, జూలపల్లి, శ్రీరాంపూర్ మండలాల్లో పాడైపోయిన కాలువల పూడికతీత పనులను ప్రాధాన్యతతో చేపట్టి సాగునీటి సౌకర్యాలను మెరుగుపరచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై సమీక్షిస్తూ రద్దు చేసిన ఇళ్లను ఇతర అర్హులైన లబ్ధిదారులకు వేగంగా కేటాయించాలని కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం 605 శాంక్షన్ ఆర్డర్లు పెండింగ్‌లో ఉన్నాయని, గ్రౌండింగ్ పూర్తిచేసిన ప్రతి ఇంటికి 5 రోజుల్లోపు శాంక్షన్ ఆర్డర్లు జారీ చేయాలని ఆదేశించారు. లను తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న 2బిహెచ్‌కే ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక, కేటాయింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్ పిడి హౌసింగ్ రాజేశ్వర్, ఎంపీడీవోలు, ఈఈ పీఆర్, హౌసింగ్ ఏఈలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పశువుల రవాణాపై అప్రమత్తంగా ఉండాలి – సీపీ అంబర్ కిషోర్ ఝా

## -నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు



**పెద్దపల్లి ప్రతినిధి మే15 ప్రజాజ్యోతి;** బక్రీద్ పండుగ (ఈ నెల 27న) సందర్భంగా పశువుల అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండాలని సీపీ అంబర్ కిషోర్ ఝా అధికారులను ఆదేశించారు. శుక్రవారం పెద్దపల్లి జోన్ సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దుబ్బపల్లి వద్ద ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా సరిహద్దు చెక్‌పోస్టును సీపీ అంబర్ కిషోర్ ఝా, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేసి, వివరాల నమోదు రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం సీపీ మాట్లాడుతూ-- బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చెక్‌పోస్ట్ వద్ద అమలులో ఉన్న భద్రతా చర్యలను పరిశీలించి విధుల్లో ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి, ప్రతి వాహనం, పశువుల వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని, సంబంధిత పత్రాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించాలని ఆదేశించారు. అనుమానాస్పద వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా రాత్రి వేళల్లో మరింత జాగ్రత్తగా విధులు నిర్వహించాలని తెలిపారు. పండుగ సమయంలో శాంతిభద్రతలను కాపాడేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సీపీ వెంట పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, సుల్తానాబాద్ సీఐ రంజిత్, సుల్తానాబాద్ ఎస్ఐ చంద్రకుమార్ తదితరులు ఉన్నారు.

# నామమాత్రంగా తనిఖీలు

**– రూ. వెయ్యి జరిమానాతో అపరిశుభ్ర ఆహారానికి చెక్**
**– రోడ్డును కబ్జా చేసినా "మామూలు"గా తీసుకున్న అధికారులు**
**– రోడ్లపైనే వాహనాల పార్కింగ్ చేసినా పట్టించుకోరా... ?**



**హుజురాబాద్, మే15, ప్రజా జ్యోతి :** హుజురాబాద్ పట్టణంలోని బార్ అండ్ రెస్టారెంట్లు, హోటళ్లలో కొనసాగుతున్న నిబంధనల ఉల్లంఘనలపై స్థానిక ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఆహార భద్రత, పారిశుధ్యం, ట్రాఫిక్ నియంత్రణ వంటి కీలక అంశాల్లో అధికారులు కఠినంగా వ్యవహరించాల్సి ఉండగా కేవలం తనిఖీలతో కాలయాపన చేస్తున్నారని పలువురు పేర్కొన్నారు. ఈ ఈ తనిఖీలు సైతం నామమాత్రంగానే నిర్వహిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల అండదండలు మెండుగా ఉండడంతో బార్ అండ్ రెస్టారెంట్ల యజమానులు నిబంధనలు తుంగలో తొక్కుతున్నారని అపవాదు లేకపోలేదు.

**– రూ. వెయ్యి జరిమానా తో అపరిశుభ్ర ఆహారానికి చెక్**

పట్టణంలోని కొన్ని బార్ అండ్ రెస్టారెంట్ల వంటశాలల్లో పరిశుభ్రత లేకపోవడం, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు పాడైపోవడం, బొద్దింకలు సంచరించడం వంటి ఘటనలు తరచూ వెలుగులోకి వస్తున్నాయి. అయినప్పటికీ సంబంధిత అధికారులు కేవలం తనిఖీలు నిర్వహించినట్లు చూపిస్తూ చిన్నపాటి జరిమానాలతోనే సరిపెడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఆహార భద్రతా నిబంధనలను ఉల్లంఘించిన సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు కేవలం రూ. వెయ్యి జరిమానా విధించి చేతులు దులుపుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో నిబంధనలు పాటించాల్సిన అవసరం లేదనే ధైర్యం వ్యాపారులకు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.

**– బొద్దింకలు, అపరిశుభ్ర వంటశాలలు... అయినా చర్యలేవి.. ?**

కొన్ని హోటళ్లలో వంటశాలల పరిస్థితి దారుణంగా ఉందని వినియోగదారులు చెబుతున్నారు. పాత్రలు సరిగా శుభ్రం చేయకపోవడం, పాడైన నూనెలను మళ్లీ మళ్లీ ఉపయోగించడం, ఫ్రిజ్‌లలో పాత ఆహారాన్ని నిల్వ ఉంచడం వంటి ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆహారం తీసుకునే ప్రదేశాల్లోనే బొద్దింకలు సంచరిస్తున్నా సంబంధిత శాఖల అధికారులు కఠిన చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన అధికారులు మాత్రం తనిఖీల పేరుతో ఫోటోలు తీసుకుని వెళ్లిపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**– రోడ్లపైనే పార్కింగ్... ట్రాఫిక్‌కు అంతరాయం**

బార్ అండ్ రెస్టారెంట్లకు వచ్చే వాహనాలను యజమానులు ప్రత్యేక పార్కింగ్ స్థలాల్లో నిలపాల్సి ఉండగా, రోడ్లపైనే వాహనాలు పార్క్ చేస్తున్నారు. దీంతో ప్రధాన రహదారులు ఇరుకుగా మారి ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా మారుతున్నాయి. రోడ్లపై నడవలేని పరిస్థితులు ఏర్పడుతున్నా, అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో వాహనాల రద్దీతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు.

**– రోడ్డును కబ్జా చేసిన "మామూలు"గా తీసుకుంటున్న అధికారులు**

హుజురాబాద్ పట్టణంలోని జనావాసల మధ్య ఉన్న బార్ ఏకంగా కబ్జా చేసి కిచెన్ గా మార్చేసిన అధికారులు "మామూలు"గానే తీసుకుంటున్నారు. రోడ్డుపై టెంటు వేసి దర్జాగా వంటలు చేస్తున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం పట్ల ఆంతర్యమేంటని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులు బార్ యజమానులతో కుమ్మక్కయ్యారా అనే అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. అధికారులు అక్రమార్కుల కు వత్తాసు పలకడం మాని చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

**– నిబంధనలు ఉల్లంఘించిన చర్యలు తీసుకోరా... ?**

నిబంధనలు ఉల్లంఘిస్తున్న బార్ అండ్ రెస్టారెంట్లపై భారీ జరిమానాలు విధించాలని, అవసరమైతే లైసెన్సులు సైతం రద్దు చేయాల్సిన అధికారులు వారి అడుగులకు మడుగులు ఒత్తుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేవలం నామమాత్రపు తనిఖీలు కాకుండా, నిరంతర పర్యవేక్షణ చేపట్టి ప్రజారోగ్యాన్ని కాపాడాలని కోరుతున్నారు. ఆహార నాణ్యత, పారిశుధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, రోడ్ల ఆక్రమణల అంశాల్లో అధికారులు కఠినంగా వ్యవహరించకపోతే పరిస్థితులు మరింత దిగజారే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.



## తనుశ్రీ ఇన్ఫ్రా లో పెట్టుబడి రేపటి మీ పిల్లల భవిష్యత్తు ఎలుక సంతోష్ కుమార్ చైర్మన్



**తిమ్మాపూర్ మే 15 ( ప్రజా జ్యోతి ) :-** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో జరిగినటువంటి సమావేశంలో తనుశ్రీ ఇన్ఫ్రా చైర్మన్ ఎలుక సంతోష్ కుమార్ మాట్లాడుతూ భూమిపై పెట్టుబడి పెట్టిన వారు భవిష్యత్తులో ఎప్పటికీ నష్టపోరని తెలియజేశారు. దేశ ప్రధాని ఇటీవలే బంగారంపై పెట్టుబడి పెట్టవద్దని తెలిపారు భూమిపై పెట్టుబడి పెట్టిన వారు భవిష్యత్తులో పిల్లలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు, రాంగోపాల్ రెడ్డి, బ్రాంచ్ మేనేజర్ జ్యోతి, శోభ రాణి, నరేష్ రఘుపతి, తిమ్మాపూర్ మండల రిపోర్టర్ కొంపల్లి శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్ ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్.

**– ధాన్యం దిగుమతి త్వరితగతిన అన్ లోడ్ చేయాలి**



**పెద్దపల్లి ప్రతినిధి మే 15 ప్రజా జ్యోతి;** పెద్దపల్లి పట్టణంలోని అన్నపూర్ణ రైస్ మిల్ ను శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆకస్మిక తనిఖీ చేశారు. మిల్లులో ధాన్యం నిల్వలు, గతంలో ఇచ్చిన ధాన్యానికి సిఎంఆర్, ప్రస్తుత నిల్వలపై కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాతో కలిసి ఆరా తీశారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చే ధాన్యాన్ని త్వరితగతిన అన్ లోడ్ చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన రైస్ మిల్లర్లు త్వరగా అన్ లోడ్ చేసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట పలువురు అధికారులు ఉన్నారు

## ఎల్ఓసి మంజూరు చేసిన వేములవాడ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ, మే, 15: ప్రజాజ్యోతి.** వేములవాడపట్టణంలోనిఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో వేములవాడ నియోజకవర్గం భీమవరం మండలం గోవిందారం గ్రామానికి చెందిన కుంట శ్రీ హర్ష అనారోగ్యంతో అత్యవసర చికిత్స అవసరమైన విషయం తెలుసుకున్న వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తక్షణమేస్పందించారు.. నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రత్యేక చికిత్స అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వం నుండి 3,00,000 రూపాయల విలువ గలరాజా ను వైద్య ఖర్చుల కోసం వెంటనే మంజూరు చేయించారు. ఈ సహాయం అందించడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ ఎంపీపీ ఆధ్వర్యంలో నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ఇల్లంతకుంట మే 15 (ప్రజజ్యోతి)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం జంగారెడ్డి పల్లె గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు ,సమాజ సేవకులు తూముకుంట్ల నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఇల్లంతకుంట మాజీ ఎం పీ పి వెంకటరమణ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ పీ గుడిసె ఐలయ్య యాదవ్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు పుష్పలత, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ్, ప్రదీప్ రెడ్డి , కేతిరెడ్డి నవీన్ రెడ్డి తదితరులు పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేందర్ రెడ్డి ఆయురారోగ్యాలతో జీవించాలని మరెన్నో సామాజిక సేవాకార్యక్రమాలు నిర్వహించాలని అభిలషించారు

## సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం మండలఅధ్యక్షులు గా సురేష్

**– జిల్లా అధ్యక్షులు చేతుల మీదుగా జవ్వాజి సురేష్ కు నియామక పత్రాలు అందజేత.**




**ముస్తాబాద్ /ప్రజా జ్యోతి** సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు లచ్చులు గారి శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా జవ్వాజి సురేష్ గౌడ్‌కు మండల అధ్యక్ష పదవి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జవ్వాజి సురేష్ గౌడ్ మాట్లా డుతూ... గీత కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. సంఘం నియవ ు నిబంధనలకు కట్టుబడి, క్రమశిక్షణతో బాధ్యతలను నిర్వర్తిస్తూ గౌడ సంఘం అభివృద్ధికి పాటుపడతానని హామీ ఇచ్చారు. సంఘం నాయకులు, సభ్యులు ఆయనకు శు భాకాంక్షలు తెలియజేస్తూ పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు.

## లింగన్నపేటలోనూతన ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం



**గంభీరావుపేట మే 15 (ప్రజాజ్యోతి);** గంభీరావు పేట మండలం లింగన్నపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన 100 కేవీ ట్రాన్స్ఫార్మర్ను శుక్రవారం ఎస్ ఈ బిక్షపతి ప్రారంభించారు. అనంతరం నర్మల గ్రామంలోని ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ వద్ద మంజూరైన 33/11 కేవీ సబ్ స్టేషన్ కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ డి. అంజయ్య, ఏఈ ఆనంద్ కుమార్, రమణ తో పాటు పలువురు రైతులు, నాయకులు పాల్గొన్నారు.

## కోనరావుపేటలో పుస్తకప్రదర్శన



**కోనరావుపేట, మే.15(ప్రజా జ్యోతి)** కోనరావు పేట మండల కేంద్రం లోని గ్రంధాలయంలో విద్యా వారోత్సవాల్లో బాగంగా శుక్రవారం పుస్తకప్రదర్శన నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్య క్రమంలో బాగంగా విద్యవారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో బాగంగా కోనరావు పేట శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను పలువురు అధికారులు, పాఠకులు తిలకించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ ఆకునూరి కవిత, బాగా రెడ్డి, ధర్మయ్య, శైలజ ప్రవళిక ,సంధ్య, అనిల్, దిలీప్ విఠల్ తదితరులు పాల్గొన్నారు.

## చిప్పలపల్లి 132 కేవీ సబ్‌స్టేషన్ను పరిశీలించిన ఎస్ఈ వేణుమాధవ్



**ముస్తాబాద్, మే 15 ( ప్రజా జ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని చిప్పలపల్లి 132 కేవీ సబ్‌స్టేషన్ను విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ వేణుమాధవ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్‌స్టేషన్‌లో అమలవుతున్న విద్యుత్ సరఫరా విధానం, నిర్వహణ పనులు, భద్రతా చర్యలు, పరికరాల పనితీరు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా పనిచేయాలని ఎస్ఈ సూచించారు. ప్రజలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించేందుకు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని విద్యుత్ లైన్ల నిర్వహణ, ట్రాన్స్‌ఫార్మర్ల పనితీరు, సాంకేతిక సమస్యల పరిష్కారంపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగుతుందని చెప్పారు. అనంతరం సెక్షన్ కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆన్‌లైన్ విద్యుత్ కనెక్షన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని, బీపీఎల్ వినియోగదారులకు 500 వాట్స్ లోపు విద్యుత్ వినియోగం కలిగిన నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. అధిక లోడ్ వినియోగం ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేకంగా పరిశీలించాలని, ట్రాన్స్‌ఫార్మర్లపై ఒత్తిడి పెరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అలాగే సిబ్బంది భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం విద్యుత్ రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంజయ్య, శ్రీనివాస్, రఘునందన్, విష్ణు తేజ, లైన్ ఇన్స్పెక్టర్లు, లైన్మెన్లు తదితరులు పాల్గొన్నారు.

# ట్రామా కేసుల్లో గోల్డెన్ అవర్ కీలకం...

### -- మెడికవర్ వైద్యులు రాజీవ్‌రెడ్డి, వేణుగోపాల్




**హుజురాబాద్, మే 15, ప్రజా జ్యోతి :** ట్రామా కేసుల్లో 'గోల్డెన్ అవర్' అత్యంత కీలకమని, రోడ్డు ప్రమాదాలు జరిగిన వెంటనే క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించడం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని మెడికవర్ ఆసుపత్రి న్యూరో సర్జన్ డాక్టర్ రాజీవ్‌రెడ్డి, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ వేణుగోపాల్ తెలిపారు. శు క్రవారం హుజురాబాద్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రస్తుతం రోడ్డు ప్రమాదాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని, ముఖ్యంగా యువత అధిక వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్ల తీవ్ర ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి బాధితులను సమీప ఆసుపత్రికి తరలించడం అత్యంత అవసరమని చెప్పారు. ప్రమాదం జరిగిన తర్వాత మొదటి గంటను వైద్య రంగంలో 'గోల్డెన్ అవర్'గా పరిగణిస్తారని, ఈ సమయంలో సరైన చికిత్స అందితే మెదడు, వెన్నెముక, అంతర్గత అవయవాలకు జరిగిన నష్టాన్ని తగ్గించవచ్చన్నారు. రోడ్డు ప్రమాదాల్లో తలకు గాయాలు, వెన్నెముక దెబ్బతినడం, ఎముకలు విరగడం, అంతర్గత రక్తస్రావం వంటి సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయని తెలిపారు. ఇలాంటి సందర్భాల్లో బాధితుడిని నిర్లక్ష్యంగా కదిలించడం ప్రమాదకరమని, సాధ్యమైనంత వరకు మెడ, వెన్నెముకకు మద్దతు ఇస్తూ అంబులెన్స్‌లో తరలించాలని సూచించారు. ప్రమాద స్థలంలో గుమిగూడే ప్రజలు వీడియోలు తీయడం కంటే బాధితుడిని రక్షించే దిశగా ముందుకు రావాలని కోరారు. ప్రమాదం తర్వాత కొంతమంది బాధితులు బయటకు బాగానే కనిపించినా లోపల మెదడు రక్తస్రావం వంటి తీవ్రమైన సమస్యలు ఉండే అవకాశం ఉందన్నారు. తలకు బలమైన దెబ్బ తగిలినప్పుడు తలనొప్పి, వాంతులు, మూర్ఛ, స్పృహలో మార్పులు కనిపిస్తే వెంటనే న్యూరో వైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రమాదాల సమయంలో ఎముకలు విరిగిన వారిని సరైన పద్ధతిలో తరలించకపోతే శాశ్వత వికలాంగత్వం వచ్చే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా వెన్నెముక గాయాలున్న వారిని జాగ్రత్తగా తరలించడం చాలా అవసరమని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక చికిత్సపై ప్రజలకు అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రమాద బాధితులకు సహాయం చేసే వారిపై చట్టపరమైన ఇబ్బందులు ఉండవని, ప్రభుత్వం 'గుడ్ సమారిటన్' నిబంధనల ద్వారా రక్షణ కల్పిస్తోందని తెలిపారు. అందువల్ల ప్రజలు భయపడకుండా ముందుకు వచ్చి బాధితులను ఆసుపత్రికి చేర్చాలని విజ్ఞప్తి చేశారు. సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరిస్తే అనేక ప్రాణాలను కాపాడవచ్చని వైద్యులు పేర్కొన్నారు. ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ విలేకరుల సమావేశంలో మార్కెటింగ హెడ్ కోట కర్ణాకర్, మనోజ్ ు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో జాప్యం వద్దు

### -అదనపు కలెక్టర్ గడ్డం నగేష్
### -కొనుగోలు కేంద్రం.. రైస్ మిల్లుల్లో తనిఖీ
### -రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశం





**ఇల్లంతకుంట మే 15 (ప్రజజ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పోత్తూరులో ధాన్యం కొనుగోలు కేంద్రం, ఏఎంసీ గోదాము మరియు రాజరాజేశ్వర రైస్ మిల్లును అదనపు కలెక్టర్ (అడిషనల్ కలెక్టర్) గడ్డం నగేష్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు విధానం, నిల్వలు, రవాణా ప్రక్రియలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఏమాత్రం తాత్సారం చేయకుండా వెంటనే కొనుగోలు చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన తాగునీరు, నీడ వంటి కనీస వసతులు కల్పించాలని సూచించారు. గోదాములో నిల్వ ఉంచిన ధాన్యం నాణ్యతను పరిశీలించిన ఆయన, నిల్వల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

రాజరాజేశ్వర రైస్ మిల్లును సందర్శించిన అదనపు కలెక్టర్.. అక్కడ జరుగుతున్న మిల్లింగ్ ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) గడువులోగా ప్రభుత్వానికి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని మిల్లు నిర్వాహకులను కోరారు. ధాన్యం రవాణాలో లారీల కొరత లేకుండా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్ సురేష్, వ్యవసాయ మరియు పౌరసరఫరా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పెళ్లి కావడం లేదనే మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య



**ఇల్లందకుంట మే 15(ప్రజాజ్యోతి):** ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్థుడు రెడ్డి కొమురయ్య చిన్న కుమారుడు రెడ్డి రాజు (25) పెళ్లి కావడం లేదనే మనస్తాపంతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, రాజు గత కొంతకాలంగా పెళ్లి విషయంలో తీవ్ర ఆందోళనకు గురవుతున్నాడు. ఈ క్రమంలో గురువారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో తన నివాసంలో ఇనుప పైపునకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అక్కడికి చేరుకుని చూడగా అప్పటికే అతడు మృతిచెందినట్లు తెలిసింది. సమాచారం అందుకున్న ఇల్లందకుంట పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పంచనామ నిర్వహించారు. మృతుడి తండ్రి రెడ్డి కొమురయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మల్లారం గ్రామ సర్పంచ్ సంగం అర్పిత వీరారెడ్డికి జాతీయస్థాయిలో ప్రథమ బహుమతి!



**వేములవాడ,మే,15:ప్రజాజ్యోతి.** గ్రామీణ భారతం డిజిటల్ బాట పడుతోంది. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటేనే వ్యవసాయ రంగం బలోపేతమై, పల్లెలు ప్రగతి పథంలో పయనిస్తాయని తెలంగాణ సర్పంచులు జాతీయ వేదికపై చాటిచెప్పారు. 'సర్పంచ్ సంవాద్' వేదికగా నిర్వహించిన 'డిజిటల్ కృషి – సమృద్ధి గావ్' పోటీలో దేశవ్యాప్తంగా అనేకమంది గ్రామ సర్పంచులు తమ వినూత్న ఆలోచనలను పంచుకోగా, అందులో రాజన్నసిరిసిల్ల జిల్లా ప్రతిభ జాతీయ స్థాయిలో మువ్వన్నెల జెండాలా మెరిసింది. వేములవాడ గ్రామీణ మండలం మల్లారం గ్రామానికి చెందిన సర్పంచ్ సంగం అర్పిత వీరారెడ్డి భారతదేశం మొత్తం మీద పాల్గొన్న సర్పంచ్‌లలో నెంబర్ 1 స్థానాన్ని కైవసం చేసుకుని ప్రథమ బహుమతి సాధించగా, చీపూర్ గ్రామానికి చెందిన సారంగి శాంతి కుమార్ ద్వితీయ బహుమతిని సాధించి తెలంగాణ కీర్తిని నిలిపారు. హర్యానాకు చెందిన అజయ్ కుమార్ తృతీయ బహుమతిని అందుకున్నారు. ?వ్యవసాయ రంగంలో డిజిటల్ టెక్నాలజీ వినియోగం, రైతులకు ముందస్తు సమాచారం అందించే విధానాలు, పారదర్శక గ్రామ పాలన, గ్రామ స్థాయిలో సాంకేతిక సేవలను ప్రజలకు చేరవేయడంలో మల్లారం గ్రామం దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచింది. ఈ విజయానికి ప్రధాన కారణం మల్లారం గ్రామపంచాయతీ కోసం ప్రత్యేకంగా రూపొందించిన డిజిటల్ వెబ్‌సైట్ (హెచ్ టీటీపీస్ //డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ మల్లారాంగ్రామపంచాయతీ . కం /ఎన్ ). గ్రామ ప్రజలకు, రైతులకు, యువతకు మరియు ప్రభుత్వ సేవలకు ఒకే వేదికగా పనిచేస్తున్న ఈ వెబ్‌సైట్‌ను సర్పంచ్ సంగం అర్పిత కుమారుడు, యువ ఇన్నోవేటర్ సంగం సమ్విత్ రెడ్డి రూపొందించడం విశేషం. గ్రామ స్థాయి పాలనలో సాంకేతికతను ఉపయోగించి గ్రామాన్ని డిజిటల్ మోడల్ విలేజ్‌గా మార్చాలనే లక్ష్యంతో రూపొందించిన ఈ ప్లాట్‌ఫామ్ ప్రస్తుతం జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంటోంది. ?ఈ సందర్భంగా మల్లారం సర్పంచ్ సంగం అర్పిత వీరారెడ్డి మాట్లాడుతూ, జాతీయ స్థాయి పోటీలో ప్రథమ బహుమతి రావడం తన గ్రామానికి దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. డిజిటల్ సాధనాల ద్వారా సాగు ఖర్చును తగ్గించి, దిగుబడిని పెంచేలా రైతుల్లో అవగాహన కల్పించడంపై తాము చేస్తున్న కృషికి ఈ గుర్తింపు లభించిందని సంతోషం వ్యక్తం చేశారు. సాంకేతికతను సామాన్య రైతుకు చేరువ చేయడంలో స్థానిక నాయకత్వం ఎంత కీలకమైన పాత్ర పోషిస్తుందో ఈ ఫలితాలు నిరూపిస్తున్నాయని, రాబోయే రోజుల్లో తమ గ్రామాన్ని డిజిటల్ వ్యవసాయంలో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఆమె పేర్కొన్నారు. ?దేశవ్యాప్తంగా వందలాది మంది గ్రామ సర్పంచులు తమ వినూత్న ఆలోచనలతో ఈ పోటీలో పాల్గొనగా, తెలంగాణలోని ఇద్దరు సర్పంచులు ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించడం విశేషం. డిజిటల్ వ్యవసాయం, గ్రామ అభివృద్ధి, ప్రజా భాగస్వామ్యం, పారదర్శకత అనే నాలుగు అంశాలను సమన్వయం చేస్తూ మల్లారం గ్రామపంచాయతీ దేశానికి దిక్సూచిగా నిలుస్తోంది. ఈ అరుదైన పురస్కారం దక్కిన సందర్భంగా సర్పంచ్ సంగం అర్పితకి, వెబ్‌సైట్ డెవలపర్ సంగం సమ్విత్ రెడ్డికి, అలాగే మల్లారం గ్రామ ప్రజలకు పలు వర్గాల నుండి, అధికారుల నుండి అభినందనలువెల్లువెత్తుతున్నాయి. మల్లారం గ్రామంలో ప్రారంభ మైన డిజిటల్ మార్పు ఇప్పుడు దేశానికి ఆదర్శంగా మారుతోంది.

# క్రీడలతో యువతకు మంచి భవిష్యత్ -- ఎస్సై ఆవుల తిరుపతి




**వీణవంక, మే 15(ప్రజాజ్యోతి )** వీణవంక మండలంలోని శివాజీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవికాల క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి, సర్పంచ్ దాసరపు సరోజన రాజేంద్రప్రసాద్ హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై ఆవుల తిరుపతి మాట్లాడుతూ యువత చెడు మార్గాల్లోకి వెళ్లకుండా ఉండాలంటే క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఇలాంటి టోర్నమెంట్‌లు దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్న 8వ వార్డు సభ్యుడు భోగం అనిల్ ను ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి ఒక్కరూ క్రీడా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తాళ్లపల్లి మహేష్, మాజీ ఉప సర్పంచ్ భానుచందర్, వార్డు సభ్యులు కుమార్, నీల శ్రీకాంత్, కార్యదర్శి యశోద, పలువురు క్రీడాకారులు మరియు గ్రామ యువత పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ దేవాలయ సీసీ రోడ్డు నిర్మాణంలో నాణ్యత లోపాలు

## – అధికారులకు ఫిర్యాదు

**ధర్మారం, మే15 (ప్రజాజ్యోతి న్యూస్):** ధర్మారం మండలం నర్సింగాపూర్ గ్రామంలోని గుట్టపై ఉన్న శ్రీకృష్ణుని దేవాలయానికి స్థానిక సమ్మక్క కమాన్ నుంచి గుట్ట వరకు నిర్మించిన సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిం చలేదని గ్రామ ఉపసర్పంచ్ బద్దం సత్యనారా యణరెడ్డి ఆరోపించారు. ఈ విషయమై వార్డు సభ్యులు జి. కొమురయ్య, చల్ల గంగయ్య, రవి, శంకరయ్య, ఏఎంసీ డైరెక్టర్ గంగారెడ్డితో కలిసి పెద్దపల్లి పంచాయతీ రాజ్ ఏఈకి ఫిర్యాదు లేఖ అందజేశారు. రోడ్డు నిర్మాణం 7 ఇంచుల మందంతో ఉండాల్సి ఉండగా కేవలం 4 నుంచి 5 ఇంచుల వరకు మాత్రమే నిర్మించారని, సిమెంట్ తక్కువగా ఉపయోగించి నాసిరకంగా పనులు చేపట్టారని ఆరోపించారు. సంబంధిత అధికారులు వెంటనే సీసీ రోడ్డును పరిశీలించి, నాణ్యత లోపాలకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# కౌలు వివాదం.. తండ్రిని చంపిన కుమారుడు



**ఇల్లందకుంట మే 15(ప్రజాజ్యోతి):** వ్యవసాయ భూమి కౌలు వివాదం ఓ కుటుంబంలో విషాదాన్ని నింపింది. అన్నదమ్ముల మధ్య జరిగిన గొడవలో జోక్యం చేసుకున్న తండ్రిని కుమారుడు రోకలిబండతో కొట్టి హత్య చేసిన ఘటన ఇల్లందకుంట మండలం చిన్నకొమటిపల్లి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన చిట్ల శ్రీధర్(38), అతని అన్న శ్రీనివాస్ మధ్య వ్యవసాయ భూమి కౌలు విషయంలో వాగ్వాదం జరిగింది. ఆగ్రహానికి గురైన శ్రీనివాస్ రోకలిబండతో శ్రీధర్‌పై దాడికి యత్నించగా, అతడు తప్పించుకున్నాడు. ఈ సమయంలో అక్కడికి వచ్చిన వారి తండ్రి చిట్ల సంపత్(60) ఇద్దరి మధ్య గొడవను ఆపేందుకు ప్రయత్నించారు. దీంతో మరింత ఆగ్రహానికి గురైన శ్రీనివాస్ చేతిలో ఉన్న రోకలిబండతో తండ్రి సంపత్ తలపై బలంగా కొట్టాడు. తీవ్రంగా గాయపడిన సంపత్‌ను కుటుంబ సభ్యులు జమ్మికుంట ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమించడంతో హనుమకొండకు తరలించారు. అయితే చికిత్సకు తరలిస్తుండగానే ఆయన మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఇల్లందకుంట ఎస్సై క్రాంతికుమార్ తెలిపారు.

# మహిళా సాధికారతకు మరో అడుగు

## వంతడుపుల మహిళా సమాఖ్య భవనానికి భూమిపూజ



**ఇల్లందకుంట, మే 15(ప్రజాజ్యోతి):** మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి తోడ్పడేలా ఇల్లందకుంట మండలం వంతడుపుల గ్రామంలో మహిళా సమాఖ్య సంఘ భవన నిర్మాణానికి శుక్రవారం ఘనంగా భూమిపూజ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సత్తి మాధవి రాజేష్ ప్రత్యేక పూజలు నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సంఘాలు గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. మహిళలు స్వయం ఉపాధి రంగాల్లో ముందుకు రావడానికి, సమావేశాలు నిర్వహించుకోవడానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన పెంపొందించుకోవడానికి ఈ భవనం ఉపయోగపడుతుందని తెలిపారు. భవన నిర్మాణానికి రూ. 10 లక్షలు మంజూరైనట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమం, విద్య, గ్రామీణ అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఆమె అన్నారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబాలు, గ్రామాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక వసతుల కల్పనకు కృషి కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.భవనం నిర్మాణం పూర్తయిన తర్వాత మహిళా సంఘాల కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా సాగుతాయని మహిళా సంఘ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలక మండలి సభ్యులు, మహిళా సంఘ ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఖుర్బానీ జంతువుల రవాణాకు భద్రత కల్పించాలి

**- కోరుట్ల ఎంఐఎం శాఖ ఆధ్వర్యంలో వినతి**



**కోరుట్ల,మే 15 ప్రజాజ్యోతి** కోరుట్లలో బక్రీద్ పండగ సందర్భంగా ఖుర్బానీ కోసం తరలించే జంతువుల రవాణాకు పూర్తి భద్రత కల్పించాలని కోరుతూ ఎంఐఎం నాయకులు, కోరుట్ల సీఐ, కోరుట్ల ఆర్డీఓ,మున్సిపల్ కమిషనర్ లకు వినతిపత్రం సమర్పించారు. చట్టబద్ధంగా తరలించే బఫెలో ఎద్దులు, మేకలు, గొర్రెలను కొందరు అడ్డుకుని ముస్లింలపై దాడులకు పాల్పడుతున్న ఘటనలను అరికట్టాలని వారు కోరారు. ఖుర్బానీ జంతువుల రవాణా సమయంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే స్లాటర్ హౌస్ పరిసరాల్లో మున్సిపాలిటీ ద్వారా శుభ్రత చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం అధ్యక్షుడు ఎండి రఫీ, ప్రధాన కార్యదర్శి వాజిద్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు, రవాణాపై కలెక్టర్ బి. సత్యప్రసాద్ సమీక్ష



**జగిత్యాల టౌన్, మే15 (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు, రవాణా, మిల్లులలో అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో సివిల్ సప్లై అధికారులు, ధర్మపురి నియోజకవర్గ అధికారులు, మరియు రైస్ మిల్లర్లతో ఆయన సమీక్ష నిర్వహించారు.మిల్లుల వద్ద లారీలు నిలిచిపోకుండా వెంటనే క్లియర్ చేయాలని, ధాన్యం నిల్వలను వేగంగా తరలించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు కల్పించాలని, ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. లోడింగ్, అన్‌లోడింగ్ పనుల్లో మిల్లర్లు సమన్వయంతో పనిచేయాలని, అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

## అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి,

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,**



**ఎండపల్లి, మే 15,ప్రజా జ్యోతి,** బక్రీద్ పండుగ నేపథ్యంలో అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జగిత్యాల ఎస్పి అశోక్ కుమార్ , అన్నారు, శుక్రవారం జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని రాజారాం పల్లి చెక్ పోస్ట్ ను వారు ఆకస్మిక తనిఖీ చేశారు, అక్కడ విధులు నిర్వహిస్తున్న, పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు పశువుల అక్రమ రవాణా అరికట్టాలని చెక్ పోస్ట్ నుంచి వెళ్లే ప్రతి వాహనాన్ని పూర్తిస్థాయిలో తనిఖీ చేయాలని ఆదేశించారు పశువులను తరలిస్తున్న వాహనాలకు సంబంధించి అవసరమైన పత్రాలను పరిశీలిస్తూ అనుమానాస్పద వాహనాలపై ప్రత్యేక నిగా ఉంచాలని సూచించారు, అధికారులు

# హమ్‌దర్ద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



**కోరుట్ల, మే 15 ప్రజాజ్యోతి** పేద మరియు అవసరమైన కుటుంబాలకు అండగా నిలుస్తూ సామాజిక సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్న హమ్‌దర్ద్ ఫౌండేషన్ మరోసారి తన సేవా హృదయాన్ని చాటుకుంది. కోరుట్ల కు చెందిన వై. శ్రీను కుటుంబంలోని 13 ఏళ్ల బాలుడు వై. వాసు అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఫౌండేషన్ సభ్యులు వెంటనే స్పందించి కుటుంబానికి 10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.వైద్య ఖర్చుల భారం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆ కుటుంబానికి ఈ సహాయం ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అవసరమైన సమయంలో తోడుగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా హమ్‌దర్ద్ ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, సమాజంలో ఎన్నో కుటుంబాలు అనారోగ్య సమస్యలతో పాటు ఆర్థిక ఇబ్బందులతో కూడా పోరాడుతున్నాయి. అలాంటి వారికి మన వంతు సహాయం అందించడం ద్వారా కొంత ఊరటనివ్వగలిగితే అదే నిజమైన సేవ అని తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్య, వైద్యం మరియు అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన వారికి తమ సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని వెల్లడించారు.ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను స్థానిక ప్రజలు అభినందించారు. నిరుపేద కుటుంబాలకు ఇలాంటి సహాయాలు అందించడం ద్వారా హమ్‌దర్ద్ ఫౌండేషన్ సమాజంలో సేవాభావానికి నిదర్శనంగా నిలుస్తోందని కొనియాడారు.




# ఇది రైతు ప్రభుత్వం కాదు-రాక్షస ప్రభుత్వం

**క్వింటాలుకు ఏడు నుండి ఎనిమిది కిలోల కంటింగా?**

**రైతు ఇబ్బందులు ప్రభుత్వానికి పట్టవా?**

**రవిశంకర్**

**చొప్పదండి మాజీ ఎమ్మెల్యే**



**మల్యాల,మే 15,ప్రజా జ్యోతి :** అధికారులు నిర్లక్ష్యం వీడి త్వరితగతిన వరి, మక్కల కొనుగోళ్లు వేగవంతం చేయాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మేరకు శుక్రవారం స్థానిక బిఆర్ఎస్ నాయకులతో మల్యాల మండలంలోని సర్వపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకం వేయడం లేదని, ఎక్కడికక్కడ కుప్పలు అలాగే ఉన్నాయని తెలిపారు.40 రోజులుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో లారీలతోపాటు హమాలీల సమస్య ఉందని, ధాన్యం తూకం లేక హమాలీకి పని లేక వారు ఉండడం లేదన్నారు.క్వింటాలుకు ఒక్క కిలోకి మించి కటింగ్ చేస్తే పీడి యాక్ట్ చేయాలన్న ఇక్కడి ఎమ్మెల్యే మాటలు ఏమయ్యాయని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ ప్రశ్నించారు.మరి క్వింటాలకు 7 నుండి 8 కిలోలు కటింగ్ చేస్తున్నారు కదా, నీపై పీడీ యాక్ట్ పెట్టాలని అన్నారు.బస్తాకు ఒక రూపాయి చొప్పున లారీ డ్రైవర్ ఇవ్వాలని కొత్త సాంప్రదాయం నాంది పలికిన ప్రభుత్వాన్ని ఏమనలో అర్థం కావడం లేదు అని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ గారి హయాంలో మే ఐదు నాటికి ధాన్యం కొనుగోలు పూర్తి అయ్యేవని, వారం పది రోజుల్లో రైతుల ఖాతాలో డబ్బులు జమ చేశామని అన్నారు. ఆరుకాలం పండించిన పంట కొనకుండా రైతులు అరిగోసపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న రోజుల్లో తప్పకుండా చెల్లించుకుంటుందని అని అన్నారు.అనంతరం సుంకె రవిశంకర్ అధికారులతో ఫోన్లో మాట్లాడుతూ, కొనుగోళ్లు వేగవంతం చేయాలని కోరారు.

# వరి కొయ్యలను కాల్చకుండా కలియదున్నాలి.....

**- నీటి యజమాన్య పద్ధతులను పాటించాలి**

**-- ప్రభుత్వ సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలి**

**-- రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమంలో**

**వ్యవసాయ అధికారి చంద్ర దీపక్**



**మల్యాల,మే 15, ప్రజా జ్యోతి :**ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, జగిత్యాల శాస్త్రవేత్తలు అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ తో అనుసంధానమై రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం మల్యాలలో నిర్వహించారు. డా. ఎన్ సాయినాథ్, మృత్తిక శాస్త్రవేత్త ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రైతులకు సాగు నీటి ఏజమాన్య పద్ధతి పంట మార్పిడి వల్ల కలిగే లాభాలు మీద అవగాహన కల్పించారు. అదేవిదంగా రైతులకు యూరియా ఇతర ఎరువుల వాడకం, తెగుళ్ళు పురుగు మందుల వాడకం, రశీదు తీసుకోవడం, విత్తన శుద్ధి చేసుకోవడం మొదలగు అంశాల మీద అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ రైతులు వరి పంట అవశేషాలు కాల్చకుండా నేలలో కాలియదున్నాలని, పంట అవశేషల యజమాన్యం చీడ పీడల నివారణ కు వేసవిలో లోతు దుక్కులు దున్నలని సూచించారు. అదేవిధంగా వేసవి మొక్కజొన్న పంటలనే కాకుండా పామాయిల్ పంటను వేసుకోవడం వల్ల అధిక ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్ మాట్లాడుతూ రైతులు అధికారి వివిధ పంటల యాజమాన్యం, ప్రభుత్వ పథకాలు, వివిధ వరి రకాల గురించి మొదలగు అంశాల మీద అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయం , సేంద్రియ ఎరువుల ఉపయోగాలు తెలుపడం జరిగింది. వరిలో కొయ్య కళ్ళు కాల్చిన ఎడల చట్టం గో ఎం స్ నేశీ . 27 ప్రకారం రూపాయలు 5000 వరకు జరిమానా గ్రామ సర్పంచి విధించవచ్చని తెలుపడం జరిగింది.ఉద్యానవన విస్తరణ అధికారి ఎన్ అనిల్ కుమార్ ఆయిల్ ఫామ్ పంట గురించి, ప్రభుత్వ రాయితీ గూర్చి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోట్ల జయ ప్రసాద్ మల్యాల సర్పంచ్, దారం ఆదిరెడ్డి , ముత్యంపేట సర్పంచ్, గ్యథం కుమార్ ఒబులాపూర్ సర్పంచ్, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎ. మంజుల, ఎస్. శ్రీలేఖ, కె. శ్రీనివాస్ మరియు ఇ. శ్రీనివాస్ , రైతులు అల్లూరి రాజేశ్వర్ రెడ్డి, డబ్బు గోవర్ధన్ రెడ్డి, చెద్రక్ రెడ్డి, సంత రాజి రెడ్డి మరియు ప్రతాప్ రెడ్డి ఉత్తమ రైతులతో పాటుగా ఇతర రైతులు పాల్గొనడం జరిగింది.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై కోరుట్ల మున్సిపాలిటీ కఠిన చర్యలు



- ప్లాస్టిక్ వాడితే జరిమానాలు తప్పవు కమిషనర్ శ్రీనివాసరావు

- బార్లు, వైన్ షాపులపై ఆకస్మిక దాడులు 17,300 జరిమానాలు విధింపు

**కోరుట్ల, మే 15 ప్రజాజ్యోతి** కోరుట్ల పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంపై మున్సిపల్ అధికారులు కఠిన చర్యలు ప్రారంభించారు. పట్టణాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చే లక్ష్యంతో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు శుక్రవారం బార్లు, పర్మిట్ రూములు, వైన్ షాపులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.తనిఖీల సమయంలో నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను వినియోగిస్తున్న వ్యాపారులను గుర్తించి భారీ మొత్తంలో ప్లాస్టిక్ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారులపై మొత్తం 17,300 జరిమానాలు విధించారు.

- ప్లాస్టిక్ నిషేధంపై రాజీ లేదన్న కమిషనర్

ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిస్థాయిలో అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నిషేధాన్ని ఎవరైనా ఉల్లంఘిస్తే భారీ జరిమానాలు విధించడంతో పాటు అవసరమైతే దుకాణాలను సీజ్ చేసే చర్యలు కూడా తీసుకుంటామని హెచ్చరించారు.పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్న ఆయన, వ్యాపారులు నిబంధనలు పాటించి ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించాలని సూచించారు.

- ట్రేడ్ లైసెన్స్ లేని దుకాణాలపై హెచ్చరిక

తనిఖీల సందర్భంగా ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేయని దుకాణదారులను కూడా అధికారులు గుర్తించారు. వెంటనే ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాలని వారికి సూచించారు. లైసెన్స్ లేకుండా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

- చెత్త వేరు చేసి ఇవ్వకపోతే చర్యలు

వ్యాపార కార్యకలాపాల ద్వారా వెలువడే చెత్తను తడి, పొడి, హానికర చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని కమిషనర్ సూచించారు. చెత్త నిర్వహణ నిబంధనలు పాటించని వారిపై ఎస్‌డబ్ల్యూఎం--2019 చట్టం ప్రకారం జరిమానాలు విధించబడతాయని తెలిపారు.ఈ తనిఖీలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ మహేష్, కోఆర్డినేటర్ హేమంత్, జవాన్లు విష్ణువర్ధన్, నితిన్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కోరుట్ల రాజకీయాల్లో కలకలం

- 20 లక్షలు ఇవ్వకపోతే కూల్చివేతలేనా..?
- శీలం వేణుగోపాల్‌పై జాప లచ్చన్న తీవ్ర ఆరోపణలు
- నిర్మాణాలను అడ్డుకుని బెదిరింపులు చేస్తున్నారంటూ ఆవేదన
- ప్రజాస్వామ్యాన్ని అవమానపరుస్తున్న రాజకీయ కక్షలు

**కోరుట్ల, మే 15 ప్రజాజ్యోతి**కోరుట్ల పట్టణ రాజకీయాల్లో కక్ష సాధింపు చర్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. మాజీ మున్సిపల్ చైర్మన్, ప్రస్తుతం 24వ వార్డు కౌన్సిలర్ భర్త అయిన శీలం వేణుగోపాల్ వ్యవహార శైలిపై స్థానికుడు జాప లచ్చన్న తీవ్ర ఆరోపణలు చేశారు. తన వార్డులోనే కాకుండా ఇతర వార్డుల్లో జరుగుతున్న నిర్మాణాలపై కూడా అనవసర జోక్యం చేసుకుంటూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మీడియా సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు.నిర్మాణ పనులు ఆపకుండా కొనసాగించాలంటే 20 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని, డబ్బులు ఇవ్వని వారిపై కేసులు పెట్టించి అధికారులతో కూల్చివేత చర్యలు చేపట్టిస్తున్నారని ఆరోపించారు. ప్రజా ప్రతినిధులుగా వ్యవహరించాల్సిన నాయకులు వ్యక్తిగత కక్షలతో సామాన్యులను వేధించడం దారుణమని మండిపడ్డారు.

- 32వ వార్డు లో నిర్మాణంపై వివాదం

జాప లచ్చన్న వివరాల ప్రకారం, 32వ వార్డులో జరుగుతున్న ఒక నిర్మాణ విషయంలో సంబంధిత కౌన్సిలర్‌ను మభ్యపెట్టే ప్రయత్నం జరిగిందని తెలిపారు. అయితే కౌన్సిలర్ తిరస్కరించడంతో ఒక అనామక వ్యక్తి పేరుతో ఫిర్యాదు చేయించి, అధికారులను రంగంలోకి దింపి కూల్చివేత చర్యలు చేపట్టించారని ఆరోపించారు.

రాజకీయ అధికారాన్ని ఉపయోగించి వ్యక్తిగత ద్వేషాలను తీర్చుకోవడం సిగ్గుచేటు. ప్రజల కోసం పని చేయాల్సిన నాయకులు భయపెట్టే రాజకీయాలకు పాల్పడుతున్నారుఅని లచ్చన్న తీవ్రస్థాయిలో విమర్శించారు.



- జువ్వాడి నర్సింగరావుకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదంటూ ఆవేదన

ఈ వ్యవహారాన్ని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి మార్పు కనిపించలేదని జాప లచ్చన్న ఆవేదన వ్యక్తం చేశారు.శీలం వేణుగోపాల్ ఆగడాలకు అడ్డూ అదుపూ లేకుండా పోయిందని, అధికార దుర్వినియోగంతో సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు.

- అధికారంతో బెదిరింపులు ప్రజాస్వామ్యానికి మచ్చ

ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన నాయకులు, ప్రజల ఇళ్లపై కక్ష సాధింపు చర్యలకు దిగడం దారుణం. అధికారాన్ని అడ్డంపెట్టుకుని బెదిరింపులు, కేసులు, కూల్చివేతలు చేయించడం ప్రజాస్వామ్యాన్ని అవమానపరచడమే అని లచ్చన్న తీవ్రంగా మండిపడ్డారు.

- స్థానికుల్లో పెరుగుతున్న అసహనం

కోరుట్ల పట్టణంలో రాజకీయ కక్షలతో సామాన్యులను వేధించే సంస్కృతి పెరుగుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు ప్రజా

## రాయికల్ సెంట్రల్ ముస్లిం కమిటీ అధ్యక్షుడిగా అబ్దుల్ నయీమ్ ఏకగ్రీవ ఎన్నిక

**రాయికల్, మే 15 (ప్రజా జ్యోతి)**

రాయికల్‌లో సెంట్రల్ ముస్లిం కమిటీ అధ్యక్ష పదవికి నామినేషన్ ప్రక్రియ నిర్వహించబడింది. ఈ ఎన్నికల్లో ముగ్గురు అభ్యర్థులు పోటీలో ఉండగా, ఎలక్షన్ కమిషనర్ సమక్షంలో అభ్యర్థులతో చర్చలు జరిపి కమిటీ ఐక్యత, సమాజ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఏకగ్రీవ నిర్ణయానికి వచ్చారు. దీంతో మదీనా మసీద్‌కు చెందిన అబ్దుల్ నయీమ్ (మ్యాంగో) రాయికల్ సెంట్రల్ ముస్లిం కమిటీ అధ్యక్షుడిగా యునానిమస్‌గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు, ముస్లిం పెద్దలు అబ్దుల్ నయీమ్ అభినందనలు తెలియజేసి, ఆయన నాయకత్వంలో కమిటీ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం అబ్దుల్ నయీమ్ మాట్లాడుతూ, కమిటీ సభ్యులందరి సహకారంతో ముస్లిం సమాజ సేవకు కృషి చేస్తానని తెలిపారు.



## పెన్షన్‌దారులకు ముఖగుర్తింపు నమోదు



**కొడిమ్యాల, మే 15 (ప్రజాజ్యోతి):**మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో ఈ నెల 15 నుంచి జూన్ 15 వరకు పెన్షన్ దారుల ఫేస్ రికగ్నిషన్ సర్వీస్ (ఎఫ్‌ఆర్‌ఎస్) ఆన్లైన్ ధృవీకరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ స్వరూప తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు ఈ ప్రక్రియను ఆన్లైన్‌లో నిర్వహించనున్నారని పేర్కొన్నారు.వృద్ధులు, వికలాంగులు, మంచానికే పరిమితమైన పెన్షన్‌దారుల వద్దకే వెళ్లి ప్రత్యేకంగా ఎఫ్‌ఆర్‌ఎస్ నమోదు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి పెన్షన్‌దారుల జీవన ధృవీకరణ ఆన్లైన్ ద్వారా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని ఎంపీడీఓ కోరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు పరిశీలించిన తహశీల్దార్,

**కొనుగోళ్ళు వేగవంతం కోసం చర్యలు,**



**ఎండపల్లి, మే 15, ప్రజా జ్యోతి** సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని ముంజంపల్లి ,మారేడుపల్లి, ఉండేడ, గ్రామాలలో ఉన్నటువంటి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎండపల్లి మండల తహశీల్దార్ ఎడ్ల అనిల్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఇంచార్జి చైర్మన్ గోళ్ళ తిరుపతి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి ,పలు గ్రామాల సర్పంచ్ ల తో కలిసి పరిశీలించారు. అనంతరం నిర్వాహకులను ధాన్యం కొనుగోళ్ల వివరాలు అడిగి తెలుసుకోవడం, రైతులకు ఎదురవుతున్న సమస్యలను పరిష్కారమే ధ్యేయంగా వారితో చర్చించడం జరిగింది, అనంతరం వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఏమైనా సమస్యలు ఉత్పన్న మైతే, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని, వారు కోరారు, ఈ కార్యక్రమంలో ముంజంపల్లి, మారేడుపల్లి ఉండేడ గ్రామ సర్పంచులు, సింగిరెడ్డి లింగారెడ్డి, బాలసాని శారద, మల్లేశం, ఆవుల మమతా తిరుపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పొలోజు శ్రీను,నాయకులు మన్నే జితేందర్ రెడ్డి ,రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు,

## ట్రాక్టర్ బోల్తా పడి మైనర్ కార్మికుడు మృతి

**నమిలికొండలో ఘటన..ట్రాక్టర్ యజమానిపై కేసు నమోదు**

**మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని ఎస్సై హెచ్చరిక**

**కొడిమ్యాల, మే 15,(ప్రజాజ్యోతి):**మండలంలోని నమిలికొండ గ్రామ పరిధిలోని ఎస్‌ఎస్‌ఎల్ బ్రిక్స్‌లో పని చేస్తున్న ఒడిశా రాష్ట్రానికి చెందిన మైనర్ కార్మికుడు ప్రమాదవశాత్తు మృతి చెందిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్సై సందీప్ తెలిపిన వివరాల ప్రకారం బాలంగీర్ జిల్లా బరియాలి గ్రామానికి చెందిన ఛబిలా దర్నా (17) కొంతకాలంగా ఇటుక భట్టీలో పనిచేస్తున్నాడు.శుక్రవారం ఉదయం ఫ్లై యాష్‌ను తరలించేందుకు ట్రాక్టర్‌ను నడిపి తీసుకెళ్తుండగా పొలాల మధ్య మట్టి ని నరుకుల్ల శ్రీనివాస్ నిర్లక్ష్యంపై ఫిర్యాదు అందడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు. మైనర్లకు వాహనాలు నడిపేందుకు అనుమతిస్తే తల్లిదండ్రులు, వాహన యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై సందీప్ హెచ్చరించారు.